విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA

Telangana | సంపుటి: 1, సంచిక: 149 | volume: 1, Issue: 149 | శనివారం 27 డిసెంబర్ 2025 పేజీలు : 8 వెల : 3.00

# ఢిల్లీకి బయల్దేరిన సీఎం రేవంత్‌రెడ్డి



**– రేపు సీడబ్ల్యూసీ సమావేశంలో పాల్గొననున్న ముఖ్యమంత్రి...**

**హైదరాబాద్:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనకు బయల్దేరారు. రేపు జరగనున్న కాంగ్రెస్ పార్టీ అత్యున్నత నిర్ణయ మండలి అయిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొననున్నారు. నిఈ సమావేశంలో దేశవ్యాప్తంగా రాజకీయ పరిస్థితులు, పార్టీ వ్యూహాలు, రానున్న ఎన్నికల ప్రణాళికలపై చర్చ జరిగే అవకాశముందని పార్టీ వర్గాలు తెలిపాయి. తెలంగాణకు సంబంధించిన అంశాలను కూడా సీఎం రేవంత్‌రెడ్డి ఈ భేటీలో ప్రస్తావించనున్నట్లు సమాచారం.

# బాలల అసాధారణ ప్రతిభకు రాష్ట్రపతి సత్కారం



**న్యూఢిల్లీ :** దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో అసాధారణ ప్రతిభ కనబరిచిన పిల్లలకు ప్రధాన మంత్రి జాతీయ బాల పురస్కారాలను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రదానం చేశారు. న్యూఢిల్లీలో జరిగిన ఈ కార్యక్రమంలో ధైర్య సాహసం, సామాజిక సేవ, పర్యావరణ పరిరక్షణ, క్రీడలు, కళలు□సంస్కృతి, విజ్ఞానం□సాంకేతిక రంగాల్లో విశేష కృషి చేసిన పిల్లలను గౌరవించారు. నిఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ, చిన్న వయసులోనే దేశానికి గర్వకారణంగా నిలిచే విజయాలు సాధించిన బాలబాలికలు భవిష్యత్తు భారతానికి పునాదులని పేర్కొన్నారు. వారి అంకితభావం, క్రమశిక్షణ, సేవాభావం సమాజానికి ఆదర్శమని చెప్పారు. ఇలాంటి ప్రతిభను ప్రోత్సహించడం ద్వారా దేశం ముందడుగు వేస్తుందన్నారు. నిఅదే కార్యక్రమంలో సిక్కు మతానికి చెందిన పదవ గురువు గురు గోవింద్ సింగ్ త్యాగాలను రాష్ట్రపతి స్మరించారు. సుమారు మూడు వందల ఇరవై సంవత్సరాల క్రితం సత్యం, న్యాయం కోసం పోరాడుతూ గురు గోవింద్ సింగ్‌తో పాటు ఆయన నలుగురు కుమారులు అత్యున్నత త్యాగాలు చేశారని పేర్కొన్నారు. ఆ త్యాగగాథలు భారతీయులందరికీ ప్రేరణగా నిలుస్తాయని అన్నారు. నిఈ పురస్కారాల కార్యక్రమం పిల్లల్లో దేశభక్తి, సేవాస్ఫూర్తి, సృజనాత్మకతను మరింత బలపరుస్తుందని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు. ప్రతిభను గుర్తించి గౌరవించే ఈ సంప్రదాయం సమాజాన్ని సానుకూల మార్గంలో ముందుకు నడిపిస్తుందని వారు పేర్కొన్నారు.

# ఉన్నావ్ అత్యాచార కేసు: కుల్దీప్ సెంగర్‌కు బెయిల్







**న్యూఢిల్లీ :** ఉత్తరప్రదేశ్‌లోని ఉన్నావ్ యువతిపై జరిగిన అత్యాచార కేసులో దోషిగా తేలిన లికుల్దీప్ సింగ్ సెంగర్‌లికు విధించిన జైలు శిక్షను ఢిల్లీ హైకోర్టు నిలిపివేస్తూ షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేయడం దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీసింది. ఈ నిర్ణయంపై మహిళా సంఘాలు, పౌరహక్కుల కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిరసనలకు దిగారు. శుక్రవారం ఢిల్లీ హైకోర్టు ఎదుట మహిళా సంఘాలకు చెందిన పలువురు కార్యకర్తలు ప్లకార్డులు చేతబట్టి నిరసన చేపట్టారు. “న్యాయం ఎవరి పక్షం?”, “అత్యాచార బాధితులకు భరోసా ఎక్కడ?” అంటూ నినాదాలు చేస్తూ కోర్టు తీర్పును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అత్యాచారానికి పాల్పడ్డ వ్యక్తికి బెయిల్ ఇవ్వడం బాధితులకు, మహిళా సమాజానికి తప్పుడు సంకేతం పంపుతోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నిరసనల నేపథ్యంలో ఢిల్లీ పోలీసులు స్పందించారు. కోర్టు పరిసరాల్లో నిరసన ప్రదర్శనలు నిషేధమని, చట్టవిరుద్ధంగా ఆందోళనలు కొనసాగితే చర్యలు తప్పవని హెచ్చరించారు. నిరసనను జంతర్ మంతర్ వంటి అనుమతిచ్చిన ప్రదేశాల్లో నిర్వహించాలని సూచించారు. మైక్ ద్వారా హెచ్చరికలు జారీ చేయడంతో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. నిఉన్నావ్ అత్యాచార కేసు ఇప్పటికే దేశవ్యాప్తంగా సంచలనం రేపిన ఘటనగా నిలిచింది. ఈ కేసులో దోషిగా తేలిన వ్యక్తికి శిక్ష నిలిపివేసి బెయిల్ మంజూరు చేయడం న్యాయవ్యవస్థపై విశ్వాసాన్ని దెబ్బతీస్తుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మహిళల భద్రత, న్యాయంపై ప్రభుత్వాలు, కోర్టులు మరింత సున్నితంగా స్పందించాల్సిన అవసరం ఉందని పలు వర్గాలు స్పష్టం చేస్తున్నాయి.

## అల్విన్ డివిజన్ కాంగ్రెస్ నాయకుడు అనిల్ రెడ్డి

# బీఆర్‌ఎస్‌లో చేరిక



**హైదరాబాద్:** హైదరాబాద్‌లోని శేరిలింగంపల్లి నియోజకవర్గం, అల్విన్ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ నాయకుడు అనిల్ రెడ్డి ఇవాళ బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా స్వాగతం పలికారు. ఈ చేరికతో శేరిలింగంపల్లి పరిధిలో బీఆర్‌ఎస్ బలం మరింత పెరిగిందని పార్టీ నేతలు అభిప్రాయపడ్డారు. నిఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, ప్రజల విశ్వాసం కోల్పోయిన కాంగ్రెస్ నాయకులు ఒక్కొక్కరిగా బీఆర్‌ఎస్ వైపు అడుగులు వేస్తున్నారని అన్నారు. తెలంగాణ అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న పార్టీకి ప్రజల మద్దతు రోజురోజుకూ పెరుగుతోందని పేర్కొన్నారు. అనిల్ రెడ్డి అనుభవం పార్టీకి ఉపయోగపడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. నిఅలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల కాలంగా వాడుతున్న అసభ్యకర భాషను కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో భాషా సంయమనం అవసరమని, హోదాకు తగిన విధంగా మాట్లాడాలని హితవు పలికారు. రాజకీయ విమర్శలు హద్దులు దాటితే సమాజంలో చెడు సందేశం వెళ్తుందని అన్నారు. నిబీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్పై రేవంత్ రెడ్డి చేస్తున్న అనుచిత వ్యాఖ్యలను కేటీఆర్ తీవ్రంగా తప్పుబట్టారు. తెలంగాణ ఉద్యమానికి నాయకత్వం వహించిన వ్యక్తిపై అవమానకర వ్యాఖ్యలు చేయడం సరికాదని పేర్కొన్నారు. ప్రజలు ఈ భాషను గమనిస్తున్నారని, రానున్న రోజుల్లో తగిన సమాధానం ఇస్తారని కేటీఆర్ స్పష్టం చేశారు.


# న్యూ ఇయర్ వేళ ‘జీరో డ్రగ్స్’ విధానం



**హైదరాబాద్:** నూతన సంవత్సర వేడుకల సందర్భంగా హైదరాబాద్ నగరంలో డ్రగ్స్ వినియోగాన్ని పూర్తిగా కట్టడి చేయడమే లక్ష్యంగా ‘జీరో డ్రగ్స్’ విధానాన్ని అమలు చేస్తున్నట్లు నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ స్పష్టం చేశారు. ఈ మేరకు నగర పోలీసు యంత్రాంగం కఠిన చర్యలకు సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. నిబంజారాహిల్స్‌లోని తెలంగాణ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో శుక్రవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో హెచ్–న్యూ, టాస్క్ ఫోర్స్, స్పెషల్ బ్రాంచ్, వెస్ట్ జోన్, సీసీఎస్ తదితర విభాగాల అధికారులతో సీపీ సజ్జనర్ విస్తృతంగా చర్చించారు. నూతన సంవత్సర వేడుకల సమయంలో డ్రగ్స్ వినియోగాన్ని ఏమాత్రం ఉపేక్షించబోమని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. నిశుక్రవారం నుంచే నగరంలోని పబ్‌లు, హోటళ్లు, రెస్టారెంట్లు, ఈవెంట్లు జరిగే ప్రదేశాల్లో ప్రత్యేక నిఘా బృందాలను మోహరించినట్లు తెలిపారు. ప్రధాన వేదికలతో పాటు సర్వీస్ అపార్ట్‌మెంట్లు, హాస్టళ్లలో జరిగే ప్రైవేట్ పార్టీలపైనా నిఘా కొనసాగుతుందని చెప్పారు. గత రెండేళ్లలో డ్రగ్స్ కేసుల్లో నిందితులుగా ఉన్న వారి కదలికలను నిశితంగా గమనిస్తున్నామని, డ్రగ్స్ సరఫరాదారులు, వినియోగదారుల జాబితా సిద్ధం చేసి నిరంతర నిఘా ఉంచాలని అధికారులకు ఆదేశించామని తెలిపారు. నగరానికి కొత్తగా వచ్చేవారి వివరాలనూ సేకరిస్తున్నామని పేర్కొన్నారు. నివేడుకల సమయపాలనపై కూడా సీపీ సజ్జనర్ కఠిన హెచ్చరికలు జారీ చేశారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా పబ్‌లు, హోటళ్లు, రెస్టారెంట్లు తప్పనిసరిగా రాత్రి ఒక గంటకే మూసివేయాలని ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే సంబంధిత పబ్‌లు, హోటళ్లు, రెస్టారెంట్లపై కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే వాటి లైసెన్సులను రద్దు చేస్తామని తేల్చిచెప్పారు. నిమైత్రీవనం, నెక్లెస్ రోడ్, ట్యాంక్‌బండ్, కేబీఆర్ పార్క్ వంటి జనసమర్థ ప్రాంతాలతో పాటు రద్దీగా ఉండే అన్ని ప్రాంతాల్లో పటిష్టమైన చెక్‌పోస్టులు, బ్యారికేడింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నిఘా పేరుతో సామాన్య ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, వేడుకలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. నగర పోలీసులంతా సమన్వయంతో పని చేసి పోలీస్ శాఖ ప్రతిష్టను మరింత పెంచాలని సీపీ సజ్జనర్ పిలుపునిచ్చారు. నిఈ సమావేశంలో డీసీపీలు ఎన్. శ్వేత, కె. అపూర్వ రావు, రక్షిత కృష్ణమూర్తి, సిహెచ్. రూపేష్, చింతమనేని శ్రీనివాస్, గైక్వాడ్ వైభవ్ రఘునాథ్‌తో పాటు టాస్క్ ఫోర్స్ అదనపు డీసీపీలు అందే శ్రీనివాస రావు, ఇక్బాల్ సిద్దిఖీ తదితర అధికారులు పాల్గొన్నారు.

## వ్యూహాత్మక డ్రోన్ల కొనుగోలుకు భారత సైన్యం కీలక అడుగు

**న్యూఢిల్లీ,** భారత సైన్యం తన ఆపరేషనల్ సామర్థ్యాన్ని మరింత పెంచుకునే దిశగా కీలక నిర్ణయం తీసుకుంది.



వ్యూహాత్మక అవసరాల కోసం మొత్తం ఇరవై రిమోట్ నియంత్రిత విమానాల కొనుగోలుకు సంబంధించిన సమాచార ఆహ్వానాన్ని సైన్యం విడుదల చేసింది. ఇందులో మైదాన ప్రాంతాల కోసం పది యూనిట్లు, ఎత్తయిన పర్వత ప్రాంతాల కోసం మరో పది యూనిట్లు కొనుగోలు చేయనున్నారు. ఈ కొనుగోళ్లు పూర్తిగా స్వదేశీ తయారీకి ప్రాధాన్యం ఇచ్చే విధానంలో చేపట్టనున్నట్లు సైన్యం స్పష్టం చేసింది. ఈ నిర్ణయంతో భారత సైన్యంలో ఆధునిక సాంకేతిక సామర్థ్యం మరింత బలపడనుంది. స్వదేశీ రక్షణ తయారీ రంగానికి ఊతం లభించడంతో పాటు, భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కొనేందుకు సైన్యం మరింత సన్నద్ధమవుతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ట్రాఫిక్ నిబంధనలతో ప్రమాదాలను నివారిద్దాం

**-ఎస్ఐ కె వినయ్ కుమార్...**

**జహీరాబాద్, డిసెంబర్ 26 (మన వార్త):** రహదారి పై భద్రత అవగాహనతో ట్రాఫిక్ నిబంధనలు పాటించి, రోడ్డు ప్రమాదాలను నివారించుకుందామని జహీరాబాద్ పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె వినయ్ కుమార్ ఓ ప్రకటనలో ప్రజలకు సూచించారు. రోజు రోజుకు పెరుగుతున్న రహదారి ప్రమాదాల దృష్ట్యా, ప్రజల ప్రాణ రక్షణే ధ్యేయంగా జహీరాబాద్ పట్టణ పోలీసులు ప్రత్యేక హెచ్చరికలు జారీ చేశారు. చిన్నపాటి నిర్లక్ష్యం కుటుంబాలకు తీరని లోటును మిగులుస్తుందని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను అరికట్టవచ్చని తెలిపారు. ప్రధానంగా హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, వాహనాలు నడిపేటప్పుడు సైడ్ ఇండికేటర్స్ ను ఉపయోగించాలని, గమ్యస్థానానికి త్వరగా చేరుకోవాలనే ఆరాటంతో వేగ పరిమితిని మించి వాహనాలను నడుపరాదని అన్నారు. కుటుంబ సభ్యులను గుర్తుంచుకుని, వేగం కంటే ప్రాణం ముఖ్యమని గుర్తించి, మద్యం సేవించి వాహనం నడుపరాదని సూచించారు. వాహనం నడిపేటప్పుడు ఫోన్ మాట్లాడటం, మెసేజ్ చేయడం వల్ల దృష్టి మళ్ళుతుందని, ఇది అత్యంత ప్రమాదాలకు గురి చేస్తుందన్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్ ను ఉల్లంగించరాదని, శీతాకాలం సందర్భంగా, ఉదయం, రాత్రి సమయాల్లో దట్టమైన మంచు కారణంగా రహదారులపై దృష్టి స్పష్టత గణనీయంగా తగ్గుతోందని, దీనివల్ల ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. వాహనదారులు తప్పకుండా లో-బీమ్ హెడ్‌లైట్ల వాడకం చేయాలని, ఆటోరిక్షాలను ఎక్కడ పడితే అక్కడ నిలుపరాదని, రహదారి భద్రత అనేది ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా గుర్తెరగాలన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు, జరిమానాలు విధించబడునని ఎస్ఐ కె వినయ్ కుమార్ హెచ్చరించారు.




# ఎర్రజెండా, కమ్యూనిస్టులు లేని పోరాటాలు లేవు

**-అంతరాలు లేని సమసమాజ స్థాపనే లక్ష్యం...**
**-మంద పవన్, సీపీఐ జిల్లా కార్యదర్శి, సిద్దిపేట...**
**-ఘనంగా గజ్వేల్ లో సీపీఐ శత జయంతి ఉత్సవాలు...**

**గజ్వేల్ డిసెంబర్ 26 మన వార్త ప్రతినిధి** ఈ దేశంలో ఎర్రజెండా లేని,కమ్యూనిస్టులు లేని పోరాటాలు లేవని,పేదల పక్షాన నిరంతరం సీపీఐ పార్టీగా పోరాడుతామని,అంతరాలు లేని సమ సమాజ స్థాపనే లక్ష్యంగా పని చేస్తామని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ అన్నారు..శుక్రవారం రోజున గజ్వేల్ కేంద్రంలో సీపీఐ 101వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని పార్టీ కార్యకర్తలు భారీ నిర్వహించారు..అనంతరం ఇందిరా గాంధీ చౌరస్తా వద్ద సీపీఐ అరుణ పతాకాన్ని మంద పవన్ ఆవిష్కరించి మాట్లాడారు..ఈ సందర్భంగా మంద పవన్ మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న సిపిఐ పార్టీ కాన్పూర్లో ఆవిర్భావం నుండి నేటి వరకు అనేక ఉద్యమాలు పోరాటాలు నిర్వహించిన ఘనత ఉందని చట్టసభల్లో కార్మికుల, కర్షకుల విద్యార్థులకు అనేక చట్టాలు చేసినటువంటి ఘనత సిపిఐ పార్టీకి ఉన్నది అన్నారు.. అదేవిధంగా దేశ స్వతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాట నిర్వహించి అనేకమంది కమ్యూనిస్టులు వీరమరణం పొంది దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో ప్రధాన పాత్ర పోషించిందని అన్నారు..తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటలు నిర్వహించి మూడు వేల గ్రామాలను విముక్తి చేసి పది లక్షల ఎకరాల భూమిని నిరుపేదలకు పంచడం జరిగిందని గుర్తు చేశారు.. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో సిపిఐ పార్టీ కీలకపాత్ర పోషించి తెలంగాణ సాధించడంలో ముందు వరుసలో ఉందన్నారు.. బడుగు బలహీన వర్గాల కోసం,విద్యార్థులకోసం,యువత కోసం,మహిళలకోసం,నిరంతరం వారి హక్కుల కోసం,ప్రజల పక్షాన కార్మికుల కర్షకుల పక్షాన పోరాటలు చేస్తున్నటువంటి పార్టీ సిపిఐ అన్నారు..తాడిత,పీడిత వర్గాల అభ్యున్నతికి సీపీఐ పాటు పడుతుందని,కొంత మంది కమ్యూనిస్టు పార్టీ వ్యతిరేకులు కమ్యూనిస్ట్ పార్టీలు అంతం అయిపోతుందని మాట్లాడుతున్నారని,కానీ ప్రకృతి ఉన్నన్ని రోజులు ఎర్రజెండా ఒరగదని ఆయన అన్నారు..నిసిపిఐ పార్టీకి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వచ్చే నెల జనవరి 18 నాడు ఖమ్మంలో నిర్వహించే శతయంతి ముగింపు ఉత్సవాల భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కమ్యూనిస్టు నాయకులు కార్యకర్తలు కార్మికులు కర్షకులు మేధావులు అన్ని వర్గాల ప్రజలు సానుభూతి పరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు..ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బట్టు దయనందరెడ్డి,జేరిపోతుల జనార్థన్,గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జి శివలింగు కృష్ణ,జిల్లా కౌన్సిల్ సభ్యులు స్వర్గం రాజేశం, మండల సహాయ కార్యదర్శి కొండంగి పోచయ్య బొడ్ల సాయిలు మొట్ట శ్రీనుచింతనిశ్రీను ముట్రాజ్ పలి హమాలి కార్మిక సంఘం నాయకులుని ప్రజ్ఞాపూర్ హమాలి కార్మిక సంఘంనాయకులుకంకుల కార్మిక సంఘం నాయకులు ని భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులుమిట్టపల్లి సుధాకర్,రామగళ్ల నరేశ్,నాయకులు నర్సింహ రెడ్డి,కానుగుల రామనకర్ మరియు మహిళలుతదితరులు పాల్గొన్నారు..




## గజ్వేల్ ఆర్ఎన్ఆర్ కాలనీ లో ఘనంగా భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**గజ్వేల్ డిసెంబర్ 26 మన వార్త ప్రతినిధి** గజ్వేల్ ఆర్ఎన్ఆర్ కాలనీ పల్లెపాహడు లో భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి అనంతరం పల్లెపాహడు గ్రామ శాఖ కార్యదర్శి కొండగింది పోచయ్య జెండా ఆవిష్కరణ చేశారు కమ్యూనిస్ట పార్టీ 100 సంవత్సరాలు వేడుకల్లో గజ్వేల్ నియోజకవర్గం సిపిఐ పార్టీ ఇన్చార్జి శివలింగ కృష్ణ మాట్లాడుతూతెలంగాణ రైతంగ సాయుధ పోరాటంలో4500 మంది అమరులై 10 లక్షల ఎకరాలు పేదలకు ప్రజలకు పంచిన చరిత భారత కమ్యూనిస్టు పార్టీది అని కొనియాడారు ఇట్టి కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు స్వర్గం రాజేశం మండల సహాయ కార్యదర్శి మొట్ట శీను భవన నిర్మాణ సంఘం అధ్యక్షులు జంగిటి మల్లేశం ఉపాధ్యక్షులు పేటబాబు అమాలి కార్మికులు స్వామిసాకలి సాయిలు కొండి రాజాం రుద్రారం బిక్షపతి మన్నె కనకయ్య మడుగు కనకయ్య యాదయ్య సింగరమైన మల్లేశం ఎల్లం చింతకింది బిక్షపతి శివలింగ కనకయ్య గొడుగు కనకయ్య తదితరులు పాల్గొన్నారు



# మల్కాజిగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా సురేష్ సేవా సమితి క్యాలెండర్ ఆవిష్కరణ

**-సామాజిక సేవల్లో విశిష్ట కృషికి ప్రశంసలు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి...**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా డిసెంబర్ 26 మన వార్త:** మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సురేష్ సేవా సమితి ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మల్కాజ్‌గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి, సురేష్ సేవా సమితి వారి నూతన సంవత్సర క్యాలెండర్‌ను తన స్వహస్తాలతో ఆవిష్కరించారు. నిఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, సామాజిక సేవా రంగంలో సురేష్ సేవా సమితి అందిస్తున్న సేవలు ఆదర్శప్రాయమని కొనియాడారు. అవసరమైన సమయంలో ప్రజలకు అండగా నిలబడి, సేవాభావంతో కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ముఖ్యంగా పేదలు, నిరుపేద కుటుంబాలు, అనాథలు మరియు అవసరంలో ఉన్నవారికి సాయం అందిస్తూ సమాజంలో విశేషమైన గుర్తింపు సంపాదించుకున్నారని తెలిపారు. నిసామాజిక సేవా రంగంలో విశిష్ట సేవలు అందించినందుకు గాను సురేష్ సేవా సమితి నిర్వాహకులు సురేష్ కి గౌరవ డాక్టరేట్ (డాక్టరేట్ ) లభించడం సంతోషకరమైన విషయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇది సమితి సేవలకు లభించిన గౌరవమని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలతో సమాజానికి మేలు చేయాలని ఆకాంక్షించారు. నిఅవసర సమయంలో ప్రజలకు అండగా నిలుస్తూ చేపడుతున్న సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. యువత సేవా రంగంలోకి రావడానికి సురేష్ సేవా సమితి ప్రేరణగా నిలుస్తోందని అన్నారు. ఇలాంటి సంస్థలకు ప్రభుత్వం, ప్రజాప్రతినిధుల మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్యంగా బీఆర్ఎస్ పార్టీ నల్వర్లు, సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్ గ్రహీత సురేష్ తో పాటు బొబ్బిలి మధుసూదన్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, సత్తన్న, నర్సింగ్, విజయ్, బషీర్, శంకర్ రెడ్డి, వంశీ, రమేష్, సరిత, శారద, అంజిరెడ్డి తదితరులు పాల్గొని సురేష్ సేవా సమితి సేవలను అభినందించారు. నికార్యక్రమం మొత్తం సేవా భావంతో, సానుకూల వాతావరణంలో కొనసాగింది. క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా సురేష్ సేవా సమితి భవిష్యత్ కార్యాచరణపై కూడా చర్చ జరగగా, మరిన్ని సామాజిక కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు సేవలందించాలనే సంకల్పం వ్యక్తమైంది. నిసమాజానికి సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న సురేష్ సేవా సమితి మరిన్ని విజయాలు సాధించాలని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు ఆకాంక్షించారు.



# దోపిడీరహిత సమాజ నిర్మాణమే సీపీఐ లక్ష్యం

**-బెజ్జంకిలో ఘనంగా సీపీఐ 101వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...**
**-సీపీఐ బెజ్జంకి మండల కార్యదర్శి బోనగిరి రూపేష్...**

**బెజ్జంకి, డిసెంబర్ 26( మన వార్త ప్రతినిధి)** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రములో సీపీఐ 101వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీపీఐ బెజ్జంకి మండల సమితి ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన ఎర్రజెండాను సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోతు రెడ్డి వెంకట్ రెడ్డి ఎగురవేశారు. అనంతరం సీనియర్ కార్యకర్తలు తో కేక్ ను కట్ చేసి నినాదాలు చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి బోనగిరి రూపేష్ మాట్లాడుతూ వందేళ్ల ఘనమైన చరిత్రతో శత వార్షికోత్సవాలను సీపీఐ సముపార్జన చేసిందనికొనియాడుతూ కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర నేటి, భావితరాలకు లెనినిజం,మార్క్సిజం సిద్ధాంతం - అధ్యయనం - ఆచరణ, వీరోచిత పోరాటాలు - ఉవ్వెత్తున ఎగసిపడిన ఉద్యమాలు అపారమైన త్యాగాలు - అనుభవాలు, ప్రజల ఆశాకిరణంగా ఎదుగుదల సంక్షోభాల ఆటుపోట్లు విజయాలు పరాజయాలు, దేదీప్యమానంగా ప్రకాశిస్తూ ఉత్తేజాన్ని నింపడం డీలాపడడం, పెరగడం - తగ్గడం, ఉద్యమం ఎత్తుపల్లాలు, కమ్యూనిస్టు నైతికతను బోధించే వర్గపోరాటల చరిత్ర అని అన్నారు. సమాజ మార్పు కోసం ఉద్యమించే ఉద్యమకారులకు సీపీఐ మార్గదర్శకంగా నిలిచిందనీ బ్రిటీష్ సామ్రాజ్యవాదుల వలస పాలనపై కన్నెర్రజేస్తూ, దోపిడీరహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా, ఎర్రజెండాను సమున్నతంగా ఎగరేస్తూ, ఆవిర్భవించిన పార్టీ సీపీఐ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సహాయకార్యదర్శి పండగ పర్శరాములు మండల కార్యదర్శి, బెజ్జంకి గ్రామ కార్యదర్శి కల్లూరి బాలమళ్ళ, పోతారం గ్రామ కార్యదర్శి నిశాని శివ కృష్ణ,, మూతన్నపేట గ్రామ కార్యదర్శి కుంట లక్ష్మన్ ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి దొంతరవేణి మహేష్ అంతంటి రాకేష్ సురేష్ సిపిఐ నాయకులు గంగుల బాలయ్య, కొమురయ్య బండి సమ్మయ్య కుంబం రాములు, దుగ్యని తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.



# తుర్కపల్లి నూతన సర్పంచ్, వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరిక



**మన వార్త ప్రతినిధి ముస్తాబాద్ 26/12/2025:** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం రోజున తుర్కపల్లి గ్రామానికి చెందిన నూతనంగా ఎన్నికైన సర్పంచ్ రోడ్డ భాగ్యతో పాటు పలువురు వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కే.కే. మహేందర్ రెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి ఘనంగా ఆహ్వానించారు. నినిఈ కార్యక్రమంలో కే.కే. మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధి, ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో ఎన్నికైన ప్రజాప్రతినిధులు పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేస్తూ గ్రామాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. నినికాంగ్రెస్ పార్టీలో చేరిన నూతన సర్పంచ్ రోడ్డ భాగ్య మాట్లాడుతూ, పార్టీ నాయకత్వంపై నమ్మకంతోనే కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. గ్రామ సమస్యల పరిష్కారం, అభివృద్ధి పనుల్లో ప్రజలతో కలిసి ముందుకు సాగుతామని హామీ ఇచ్చారు. నినిఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నూతనంగా చేరిన ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు.

# చలో కలెక్టరేట్ ను విజయవంతం చేయండి



**వేములవాడ,డిసెంబర్ 26 (మన వార్త)** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం టి యు డబ్ల్యూ జె హెచ్ 143 రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు తలపెట్టిన ఈనెల 27న చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టి యు డబ్ల్యూ జె రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా పిలుపునిచ్చారు. వేములవాడ పట్టణంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం విడుదల చేసిన నూతన జీవో 252 వర్కింగ్ జర్నలిస్టుల హక్కులను కాలరాసే విధంగా ఉందని మండిపడ్డారు. నూతన జీవో ప్రకారం డెస్క్ జర్నలిస్టులు, కేబుల్ జర్నలిస్టులకు తీరని అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల హక్కులను, సంక్షేమాన్ని కాలరాసే విధంగా ప్రభుత్వం అనుసరించినట్లయితే సహించేది లేదని ధ్వజమెత్తారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టులను గత ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో విస్మరించారన్నారు. మెజారిటీ జర్నలిస్టుల సహకారంతో అధికారంలోకి వచ్చిన ప్రస్తుత ప్రభుత్వం అంతకంటే దారుణంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. నూతనంగా విడుదల చేసిన జీవో నెంబర్ 252 ను వెంటనే సవరించని యెడల రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ నేతృత్వంలో ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృత పరుస్తామని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు రేగుల రాంప్రసాద్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మొహమ్మద్ రఫీ, వర్కింగ్ ప్రెసిడెంట్ కొలిపాక నరసయ్య, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు సయ్యద్ అలీ, అబ్దుల్ జబ్బర్, దేబ్బేటి ప్రవీణ్, చేకూర్తి నవీన్ లు పాల్గొన్నారు.

## జనవరి 18న ఖమ్మం నగరానికి దండుగా కదులుదాం


**-సిపిఐ శతాబ్ది ఉత్సవాలను ప్రజల పండుగగా మార్చాలి...**
**-పార్టీ శ్రేణులకు బెజవాడ రవిబాబు పిలుపు...**
**-ఘనంగా వందేళ్ళ సిపిఐ సంబరాలు...**
**-సిపిఐ వందేళ్ళ ఆవిర్భావ దినోత్సవ పథకాన్ని ఆవిష్కరించిన రవిబాబు...**

**మధిర, డిసెంబర్26( మన వార్త:** కమ్యూనిజం అజరామారం అని మనిషి మనుగడ ఉన్నంతవరకు కమ్యూనిస్టులు ఉంటారని ఈ వందేళ్లపాటు ప్రజా సమస్యల పరిష్కారానికి భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)అనేక పోరాటాలు త్యాగాలు చేసిందని రాబోయే వందేళ్లు కూడా అనునిత్యం ప్రజాక్షేత్రంలోనే ఉంటామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు అన్నారు.శుక్రవారం మడుపల్లి సిపిఐ కార్యాలయంలో సిపిఐ వందేళ్ళ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు.ముందుగా వందేళ్ల అరుణ పతాకాన్ని బెజవాడ రవిబాబు ఆవిష్కరించారు.అనంతరం సిపిఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు అధ్యక్షతన జరిగిన సభలో బెజవాడ రవిబాబు మాట్లాడుతూ,సిపిఐ వందేళు పూర్తిచేసుకుంటున్న సందర్భంగా జనవరి 18న ఖమ్మం నగరంలో జరిగే శతవసంతాల ముగింపు బహిరంగ సభకు ప్రతి పల్లె, పట్టణం నుంచి దండుగా కదలాలని,అందుకోసం పార్టీ శ్రేణులు నిరంతరం శ్రమించాలన్నారు.సిపిఐ శతవసంతాల ఉత్సవాలు కేవలం పార్టీ వేడుకలుగా కాకుండా,ప్రజల ఉద్యమ చరిత్రను గుర్తు చేసే సమయంగా వుండాలని, అందుకు పార్టీ శ్రేణులు నిసిపిఐ శతాబ్ది ఉత్సవాలను ప్రజల పండుగగా మార్చాలని రవిబాబు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు పెరుమాళ్ళపల్లి ప్రకాష్ రావు, జల్లా బ్రహ్మం,పంగా శేషగిరిరావు,అన్నవరపు సత్యనారాయణ,ఊట్ల కామేశ్వరరావు,పున్నవల్లి అప్పారావు,నరసింహారావు, మడుపల్లి సిపిఐ గ్రామ శాఖ నాయకులు కార్యకర్తలు ప్రజా సంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు.




## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ వర్ధంతి..

**జమ్మికుంట, డిసెంబర్ 26( మన వార్త (ప్రతినిధి):**జమ్మికుంట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ వర్ధంతి వేడుకలు యువజన కాంగ్రెస్ జమ్మికుంట మండల కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ నాయకులు మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశం ఒక గొప్ప ఆర్థిక సంస్కర్తను కోల్పోయిందనీ, మాజీ ఆర్థిక శాఖ మంత్రిగా, మాజీ ప్రధానమంత్రిగా మన్మోహన్ సింగ్ దేశానికి చేసిన సేవలను కొనియాడుతూ ఆయన సేవలు దేశం ఏ నాటికి మరిచిపోదనీ తెలిపారు. 2004 నుంచి 2014 వరకు ప్రధానిగా అనేక గొప్ప చట్టాలను తీసుకొచ్చి పెనుమార్పులు చేశారని, సమాచార హక్కు చట్టం విద్యా హక్కు చట్టం, ఆహార భద్రత చట్టం, లోక్ పాల్ బిల్లు, జాతీయ ఉపాధి హామీ పథకం వంటి అనేక చట్టాలను అమలు చేసిన ఘనత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ కే దక్కుతుందని యువజన కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. క్రమశిక్షణకు మారు పేరు, నమ్మిన సిద్ధాంతాన్ని జీవితకాలం ఆచరించిన గొప్ప మనిషి మన్మోహన్ సింగ్ అని తెలిపారు.నిఅనంతరం యువజన కాంగ్రెస్ జమ్మికుంట మండల కమిటీ సమీక్ష సమావేశాన్ని నిర్వహించి ఇటీవల జరిగిన స్థానిక సంస్థల్లో సర్పంచులుగా, వార్డు మెంబర్లుగా ప్రజా ఆశీర్వాదంతో ఎన్నికైన యువతకు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా, పల్లెలు అభివృద్ధి చెందడం కోసం సరియైన ప్రణాళికను ఏర్పరిచే యువ నాయకత్వాన్ని, ప్రోత్సహించిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. రానున్న ఎంపిటిసి, జడ్పిటిసి, మున్సిపల్ ఎన్నికలలో ప్రజలు ఇదే పంథాలో యువతను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో, జిల్లా ప్రధాన కార్యదర్శులు పార్లపల్లి నాగరాజు, దొడ్డే సంధ్యా నవీన్, జిల్లా కార్యదర్శి సజ్జద్ మహమ్మద్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శులు పంజాల అజయ్, రోమాల రాజ్ కుమార్, మండల ఉపాధ్యక్షులు దేవనూరి వినయ్, ఆకినపల్లి శ్యామ్, ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్, యువజన నాయకులు సూర్య, సాయి తేజ, శశి, భగవాన్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన పాలకవర్గాన్ని సన్మానించిన శ్రీకృష్ణ గోపాల ట్రస్ట్...



**ఇల్లంతకుంట,డిసెంబర్ 26 (మన ప్రతినిధి):**ఇల్లంతకుంట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ నూతన పాలకవర్గాన్ని శ్రీకృష్ణ గోపాల ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు.ట్రస్ట్ చైర్మన్ అయ్యన్నగారి హరికృష్ణా రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ మామిడి రాజు,ఉపసర్పంచ్ మూగ నాగరాజు శర్మతో పాటు వార్డు సభ్యులను శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మామిడి రాజు మాట్లాడుతూ,ముప్పై మూడు దేవతలకు నిలయమైన గోమాతల సమక్షంలో సన్మానం జరగడం తనకు గర్వకారణమన్నారు.గోశాల అభివృద్ధికి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.ఉపసర్పంచ్ నాగరాజు శర్మ మాట్లాడుతూ,సృష్టిలో భూమాత,గోమాత,జన్మనిచ్చిన తల్లి ముఖ్యమని,వీరి లేకుండా జీవన సృష్టి అసాధ్యమన్నారు.ట్రస్ట్ చైర్మన్ హరికృష్ణా రెడ్డి మాట్లాడుతూ,గోసేవ చేయడం పూర్వజన్మ సుకృతమని,గోమాత సేవ అత్యంత శ్రేష్టమని అన్నారు.పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో గోవుల పాత్ర కీలకమని పేర్కొంటూ,సేంద్రీయ వ్యవసాయానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.మాజీ సర్పంచ్ కూనబోయిన బాలరాజు మాట్లాడుతూ,గోవుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఉపాధ్యక్షులు నార్ల రాంకిషన్,బోనగిరి రాము,నారెడ్డి, కిశోర్ రెడ్డి, మహేందర్ రెడ్డి,కేసరి కనకయ్య,చిట్టి ప్రదీప్ రెడ్డి,మంద చక్రధర్ రెడ్డి,వార్డు సభ్యులు రేగుల కార్తీక్,సుమన్,మామిడి శ్రీను,దీపిక రవితేజ,దయ్యాల శ్రీలత మహేష్, ప్రమీల వెంకన్న,మామిడి సుశీల,చేరాల వంశీ,అంతం శ్రీకాంత్,గోసేవకులు మల్లేశం,కట్ట ఎల్లారెడ్డి,రాజస్థాన్ గణేష్,బత్తిని ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## నీటి వసతి ఏర్పాటుకు సహాయం



**బెజ్జంకి,డిసెంబర్ 26(మన వార్త):**నీటి వసతి ఏర్పాటుకు సహాయం అందజేయడం జరిగింది.సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని దేవక్కపల్లి గ్రామంలో జనవరి నెలలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాటులో భాగంగా నీటి సౌకర్యం కోసం మాజీ ఎంపీపీ ఒగ్గు దామోదర్,ఒంటెల సంపత్ రెడ్డి లు 20,000 వేల విలువ గల బోరు పంపు మోటర్ అందజేశారు.వీరి సహాయానికి జాతర కమిటీ చైర్మన్ జంగిడి సంజీవ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముక్కీస రత్నాకర్ రెడ్డి,భైర సంతోష్,జాతర కమిటీ సభ్యులు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఫలించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కృషి

**ఇల్లందకుంట, డిసెంబర్ 26, (మనవార్త (ప్రతినిధి):**బీజేపీ సీనియర్ నాయకులు మట్ట పవన్ రెడ్డినిప్రధానమంత్రి నరేంద్ర మోడీ 'ఖేలో ఇండియా' ద్వారా క్రీడలు గ్రామ స్థాయికి చేర్చాలనే మాటలకు, జమ్మికుంటే ప్రత్యక్ష ఉదాహరణ అని బీజేపీ సీనియర్ నాయకులు మట్ట పవన్ రెడ్డి అన్నారు. మట్ట పవన్ రెడ్డి ఇల్లందకుంట మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 4 లైన్ల సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ నిర్మాణం కోసం రూ. 6.50 కోట్ల నిధులను జమ్మికుంట పట్టణానికి ఖేలో ఇండియా పథకం యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ద్వారా విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తూ గ్రామీణ ప్రాంతాల్లో కూడా అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలు అందించాలన్న కేంద్ర ప్రభుత్వ దూరదృష్టి వల్ల ఈ ప్రాజెక్టు సాకారం అవుతోందనీ ఈ నిధుల మంజూరు ద్వారా జమ్మికుంట మరియు పరిసర ప్రాంతాల యువతకు ఉత్తమమైన శిక్షణా అవకాశాలు, అథ్లెటిక్ రంగంలో మెరుగైన భవిష్యత్తు కోసం గ్రామీణ ప్రతిభను గుర్తించి, ప్రపంచ స్థాయిలో నిలబెట్టాలన్న క్రీడా విజన్‌కి ఇది మరో ఉదాహరణ అని తెలిపారు.మోడీ ప్రభుత్వ అభివృద్ధి లక్ష్యాల్లో క్రీడలు కూడా ముఖ్యమైన భాగమని ఈ నిర్ణయం మరోసారి రుజువు చేసింది. జమ్మికుంట పరిసర ప్రాంత యువ క్రీడాకారులు రాబోయే రోజుల్లో జాతీయ, అంతర్జాతీయ వేదికలపై పతాకాలు ఎగరేవారనే సంపూర్ణ నమ్మకం మాకు ఉందనీ మట్ట పవన్ రెడ్డి పేర్కొన్నారు.ఈ ట్రాక్ నిర్మాణం పూర్తయ్యే వెంటనే జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక ,కమలాపూర్ సహా పరిసర మండలాల యువ అథ్లెట్స్‌కు అంతర్జాతీయ స్థాయి శిక్షణా అవకాశాలు లభించనున్నాయనీ స్థానిక ప్రతిభను వెలికితీసి, జాతీయ □ అంతర్జాతీయ వేదికలపై పోటీ చేయగల సామర్థ్యాన్ని పెంపొందించే బలమైన వేదికగా ఈ ప్రాజెక్టు నిలవనుందనీ తెలిపారు.దీనికి కృషి చేసిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారికి మరియు కేంద్ర మంత్రి వర్యులు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ గారికి యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ మంత్రి మన్సుక్ మాండవియ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు



## పేద ప్రజల కోసం వందేళ్లుగా పోరాడుతున్న పార్టీ సిపిఐ



**ఇల్లందకుంట, డిసెంబర్ 26, (మనవార్త (ప్రతినిధి):** మాదారపు రత్నాకర్ గౌడ్‌నిసిపిఐ ఇల్లందకుంట మండల కార్యదర్శినిని బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాటం చేసి దేశ స్వాతంత్ర్యం కోసం అనేకమంది పోరాట వీరులను త్యాగం చేసిన సిపిఐ, 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న ఏకైక పార్టీ సిపిఐ అని, పేద ప్రజల పక్షాన నిరంతరం ఉద్యమాలు చేస్తున్న పార్టీ సీపీఐ అని సిపిఐ ఇల్లందకుంట మండల కార్యదర్శినిమాదారపు రత్నాకర్ గౌడ్ అన్నారునినిఈరోజు సిపిఐ 100వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని ఇల్లందకుంట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పార్టీ జెండాను మండల కార్యదర్శి రత్నాకర్ గౌడ్ ఆవిష్కరించారునినిఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూనికార్మికుల, రైతుల, విద్యార్థి, యువజనుల పక్షాన మహాతరమైన పోరాటాలు చేసి అనేక విజయాలు సాధించడం చరిత్ర సిపిఐ కి ఉందని.నినిహైదరాబాద్ సంస్థానంలో రాచరిక పాలన అంతముందించి ప్రజాస్వామ్య పరిపాలనకు నడుం బిగించిన సిపిఐ పార్టీ అశేష త్యాగాలను చేసింది. ఉరికొయాలను ముద్దాడింది. ప్రపంచం గర్వించే విధంగా చరిత్రలో స్థిరస్థాయిగా నిలిచే విధంగా రైతాంగ సాయుధ పోరాటాన్ని నడిపింది సిపిఐ.నిదున్నేవాడికి భూమి కావాలని ప్రభుత్వం ప్రజలందరికీ కనీస అవసరాలు అయినా కూడు, గూడు ,గుడ్డ ఏర్పాటు చేయాలనే కార్యక్రమ ఎజెండా నీ ప్రభుత్వాల ముందు పెట్టీ వాటిని సాధించడంలో క్రియాశీలకమైన పాత్ర సిపిఐ పార్టీ పోషించింది. రానున్న రోజుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబించే ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఐ అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తామని, భవిష్యత్ భారతదేశా రాజకీయాలకు ఎర్రజెండానే ప్రత్యామ్నాయమని, రానున్న రోజుల్లో ఇల్లందకుంట మండలంలో గ్రామ గ్రామాన సిపిఐ ని విస్తరిస్తామని రత్నాకర్ గౌడ్ తెలిపారు ఈ కార్యక్రమంలో రాంగోపాల్ ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి లద్దనూరు విష్ణు ఎండి అజీమ్ అవినాష్ గూడెపురాకేష్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు

## కేవల్ కిషన్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి...



**చేగుంట డిసెంబర్ 26 ( మన వార్త (ప్రతినిధి)** చేగుంట మండలం పోలంపల్లి గ్రామ శివారులో కేవల్ కిషన్ 65వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన సమాధి వద్ద పూలమాలవేసి నివాళులర్పించారు, చేగుంట మండలంలోని పొలంపల్లి శివారులో ఆయనను హత్య చేయడంతో నాటి నుండి నేటి వరకు ఆయన వర్ధంతి వేడుకలు జయంతి వేడుకలు నిర్వహించడం జరుగుతుందని ఒక మానవుడి లాగా కాకుండా ఒక దేవునిలా ఆయనను కొలుస్తూ కమ్యూనిటీ హాల్ ను ఏర్పాటు చేయాలని వారు కోరారు. ప్రతినిత్యం కేవల్ కిషన్ పేద ప్రజల కోసం ఆలోచించేవాడని, ప్రభుత్వం అధికారికంగా ఉత్సవాల నిర్వహించడం చాలా అభినందనీయమని వారన్నారు, ఈ కార్యక్రమంలో శాసనమండలి ఉపాధ్యక్షులు రాష్ట్ర ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు బండా ప్రకాష్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మందుల వరలక్ష్మి, జిల్లా మత్స్యశాఖ అధ్యక్షులు మానేగళ్ళ రామకృష్ణయ్య, స్థానిక సర్పంచ్ కొండి రాజ్యలక్ష్మి స్వామి, రాష్ట్ర ముదిరాజ్ ఉపాధ్యక్షులు సత్తయ్య, సిద్దిపేట జిల్లా బిజెపి అధ్యక్షుడు బైరి శంకర్, హైకోర్టు న్యాయవాది పాండు, కొట్టాల యాదగిరి, పుట్టి అక్షయ్, కనకయ్య, గ్రేటర్ హైదరాబాద్ కోఆర్డినేటర్ సతీష్, అరుణ ప్రభాకర్, అశ్విని శ్రీనివాస్, సత్య గౌడ్.



## సిరికొండలో గొర్లకు నట్టల నివారణ మందుల పంపిణీ...



**ఇల్లంతకుంట,డిసెంబర్ 26 (మన ప్రతినిధి):** ఇల్లంతకుంట మండలంలోని సిరికొండ గ్రామంలో శుక్రవారం గొల్ల కురుమ గొర్రెల పెంపకదారులకు చెందిన గొర్ల ఆరోగ్య సంరక్షణ దిశగా నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ గొడుగు విఠల్ పాల్గొని గొర్లకు,మేకలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,గొర్ల ఆరోగ్యం మెరుగుపడితేనే గొర్రెల పెంపకదారుల జీవన భద్రత బలపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వెటర్నరీ పశు వైద్యాధికారి పూర్ణ చంద్రిక,అసిస్టెంట్ చంద్రయ్య,గొర్రెల మేకల కాపరులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి పుష్ప రథోత్సవానికి స్వాగతం పలికిన ఎన్ సీ రాజమౌళి

**గజ్వేల్ డిసెంబర్ 26 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ శ్రీ అయ్యప్ప స్వామి ఆలయం నుండి పురవీధుల మీదుగా అంగడిపేట హనుమాన్ దేవాలయం వరకు అయ్యప్ప స్వామి పుష్ప రథోత్సవం కన్నుల



పండుగగా నిర్వహించారు ఈ సందర్భంగా పుష్ప రథోత్సవానికి ఘన స్వాగతం పలికిన గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ ఎన్ సీ రాజమౌళి కుటుంబ సభ్యులు, అయ్యప్ప స్వాములకు భక్తులకు అరటి పనులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా రాజమౌళి మాట్లాడుతూ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి కరుణ కటాక్షలతో అందరూ బాగుండాలని కోరుకుంటూ అయ్యప్ప స్వామి పుష్ప రథోత్సవం వైభవంగా నిర్వహించడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి స్వామివారి కరుణాకటాక్షాలు ఉంటాయని అన్నారు ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్, అయ్యప్ప దేవాలయం కమిటి అధ్యక్షుడు ఎర్రం శ్రీనివాస్ గురుస్వామి, ప్రధాన కార్యదర్శి రవీందర్ స్వామి, కోశాధికారి నారాయణ రెడ్డి,కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ, గంగిశెట్టి ఉమేష్,ఆంజనేయులు, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు

## వందేళ్ల సీపీఐ ఉద్యమం కొనసాగిస్తూ ముందుకు..

**–కామ్రేడ్ బద్దం ఎల్లారెడ్డి వారి ఆశయ సాధనలో ముందుకెళ్తాం...**

**ఇల్లంతకుంట,డిసెంబర్ 26 (మన వార్త ప్రతినిధి):**సీపీఐ పార్టీ ఆవిర్భావానికి నేటితో 100 సంవత్సరాలు పూర్తి కావడంతో రాష్ట్రవ్యాప్తంగా శతాబ్ది వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మండల కేంద్రంలో



శుక్రవారం సీపీఐ పార్టీ మండల కార్యదర్శి కామ్రేడ్ తిరుపతి రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, 1925 డిసెంబర్ 26న కాన్పూర్‌లో సీపీఐ పార్టీ ఆవిర్భవించిన నాటి నుంచి దేశ స్వాతంత్ర్య పోరాటంతో పాటు కార్మికులు,రైతులు,పేదల హక్కుల కోసం నిరంతర పోరాటాలు సాగించిందన్నారు. తెలంగాణ విలీనానికి రైతాంగ సాయుధ పోరాటం చేసి లక్షలాది ఎకరాల భూములను పేదలకు పంచి,నిజాం నిరంకుశ పాలనకు తెరదించడంలో సీపీఐ కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా కార్మిక హక్కులు,జీఓల అమలు కోసం ఉద్యమాలు కొనసాగుతున్నాయని,కార్మికులు,ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని,కనీస వేతనం రూ. 26 వేలుగా నిర్ణయించాలని డిమాండ్ చేస్తూ పోరాటాలు చేస్తున్నామన్నారు. వందేళ్లు పూర్తైనప్పటికీ సీపీఐ పార్టీ నూతనోత్సాహంతో ముందుకు సాగుతోందన్నారు. శతాబ్ది వేడుకల్లో భాగంగా జనవరి 3న జిల్లాలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నట్లు,జనవరి 18న ఖమ్మంలో ఐదు లక్షల మందితో ముగింపు సభ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సభకు 40 దేశాల నాయకులు హాజరవుతారని, 15 వేల మంది జనసేవాదళ్ కార్యకర్తలతో కావాతు ఉంటుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మంద అనిల్ కుమార్,కౌన్సిల్ సభ్యులు సావనపెల్లి మల్లేశం,మండల నాయకులు ముత్యాల మల్లారెడ్డి,జుట్టు అఖిల్,వేములవాడ హరీష్,సావనపెల్లి విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేవల్ కిషన్ వర్ధంతి వేడుకలు...



**చేగుంట డిసెంబర్ 26 ( మన వార్త ప్రతినిధి)** చేగుంట మండలం పోలంపల్లి గ్రామ శివారులో కామ్రేడ్ కేవల్ కిషన్ 65వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఆయన సమాధి వద్ద కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పూలమాలవేసి నివాళు లర్పించారు, నూతనంగా సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందిన పోలంపల్లి సర్పంచ్ రాజ్యలక్ష్మి, ఝాన్సీ లింగాపూర్ సర్పంచ్ రామకృష్ణయ్య, కామారం తండా సర్పంచ్ మోహన్ నాయకులను ఆయన శాలువాలతో సన్మానించారు, ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు పుట్టి అక్షయ్ మాట్లాడుతూ ముదిరాజ్ సంఘ భవనానికి నిధులు మంజూరు చేయాలని ఫిషరీస్ సంస్థకు సంబంధించిన ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఆయన కోరారు,



ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ కామ్రేడ్ కేవల్ కిషన్ వద్ద తన సొంత నిధులు కేటాయించి బోర్ వేసి మోటార్ బిగిస్తానని ముదిరాజ్ సంఘ భవనానికి జిల్లా కేంద్రంలో నిర్మాణం కోసం 10 లక్షలు నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు, అదే విధంగా ఫిషరీస్ సంబంధించిన ప్రభుత్వ స్థలాన్ని కాపాడేందుకు 10 లక్షల కేటాయిస్తున్నారు తెలిపారు ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు మానెగళ్ల రామకృష్ణయ్య, మహిళా అధ్యక్షురాలు అరుణ ప్రభాకర్, పుట్టి అక్షయ్ కుమార్, కొండి స్వామి, మానెగళ్ల భాస్కర్, వీనా కుమారి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ టీపీసీసీ రాష్ట్ర నాయకుడు సుప్రభాత రావు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ రెడ్డి, మనోహరాబాద్ మైపాల్ రెడ్డి, గోపాలకృష్ణ. తదితరులు పాల్గొన్నారు

## వేములవాడ బద్ది పోచమ్మ ఆలయం వద్ద భక్తులకు తప్పని తిప్పలు...




**వేములవాడ, డిసెంబర్ 26(మన వార్త ప్రతినిధి):**వేములవాడ బద్దిపోచమ్మ గుడి వద్ద భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. వేములవాడ భీమేశ్వర ఆలయాన్ని దర్శించుకున్న భక్తులు బద్దిపోచమ్మ కు బోనం చెల్లించుకోవడం ఆనవాయితీ. నిపోచమ్మ గుడి ముందు కొబ్బరికాయలు కొట్టే చోట రోడ్డుపై పెద్ద గుంత ఏర్పడి గుంతలో నీరు నిలచి భక్తులకు ఇబ్బందిగా మారింది. భక్తి శ్రద్ధలతో బోనం సమర్పించి కొబ్బరి కాయ కొట్టి మొక్కులు చెల్లించుకునే సమయంలో భక్తులకు అసంతృప్తి వ్యక్తమవుతోంది. అటువైపు వెళ్లే వాహనదారులు గుంతతో నానా తిప్పలు పడుతున్నారు. కొన్ని సమయాల్లో స్వల్ప ప్రమాదాలు జరుగుతున్నాయని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నివరుసగా సెలవులు రావడం, సమ్మక్క సారలమ్మ జాతర సమీపిస్తుండటంతో భక్తుల తాకిడి ఎక్కువవుతోంది. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశం కావున గుంతతో వాహనాలు అదుపుతప్పే ప్రమాదం పొంచి ఉందని,సంబంధిత అధికారులు స్పందించి ఎలాంటి ప్రమాదం జరగక ముందే గుంతను మరమత్తులు చేసి భక్తులు ప్రశాంతంగా మొక్కులు చెల్లించుకునేలా చూడాలని అధికారులను భక్తులు కోరుతున్నారు.

## ముక్కోటి ఏకాదశి కి మంత్రికి ఆహ్వానం..



**ఇళ్ళందకుంట,26( మన వార్త ప్రతినిధి):**హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ గింగిలే రామారావు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానశీ మేమేంటోను బహుకరించారు. నిఈ నెల 30 న వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఇల్లంతకుంట మండలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం లో జరిగే ముక్కోటి ఏకాదశి కార్యక్రమానికి రావాలని నిమంత్రి పొన్నం ప్రభాకర్ కు నిఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానం పలికారు. తిరుపతి దేవస్థానం లడ్డును అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు గోడిసెల పరమేష్, గోలి కిరణ్ ఎడ్ల కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లకు జాబ్ సెక్యూరిటీతో పాటు యూజీసీ పే స్కేల్స్ అమలు చేయాలని విప్ ఆది శ్రీనివాస్ కు వినతి



**వేములవాడ డిసెంబర్ 26 (మన వార్త )** తెలంగాణ యూనివర్సిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లకు జాబ్ సెక్యూరిటీతో పాటు యూజీసీ పే స్కేల్స్ అమలు చేయాలని కోరుతూ గత ఏప్రిల్ 2025లో నిర్వహించిన ధర్నాకు రాష్ట్ర ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి ఒక నెలలో సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఎనిమిది నెలలు గడిచినా విద్యాశాఖ అధికారుల నుంచి ఎలాంటి చర్యలు లేకపోవడంతో మరోసారి ప్రభుత్వ దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కలిసి ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితా రానా మరియు ముఖ్యమంత్రికి తమ సమస్యను వివరించి తక్షణ పరిష్కారం చూపించాలని కోరారు. ఈ వినతికి ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకెళ్లి న్యాయం చేయడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జేఎన్‌టీయూహెచ్ యూసీఈఆర్‌కు చెందిన డి. భాస్కర్, బి. రంజిత్ కుమార్, బి. నర్సయ్య, ఎస్. కుమార స్వామి, జి. శ్రావణ్ కుమార్, కె.తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## తోటి విద్యార్థిని సర్పంచ్ కు ఘన సన్మానం...

**–అనంతారం గ్రామ యువకులు శాలువాతో ఘన సన్మానం...**

**ఇల్లంతకుంట,డిసెంబర్ 26 (మన వార్త ప్రతినిధి):**ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామంలో నూతనంగా




ఎన్నికైన సర్పంచ్ వొల్లాల రజిత,వెంకటేశం ను,గ్రామ చిన్న నాటి స్నేహితులు శుక్రవారం ఘనంగా శాలువాతో సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తొటి స్నేహితులు మాట్లాడుతూ,గ్రామంలో దేనికైనా యువత ముందుంటేనే అభివృద్ధి సాధ్యమవుతుంది. మా తోటి స్నేహితురాలుని సర్పంచ్‌గా చూసి ఎంతో ఉత్సాహంగా ఉంది. ఆమె ప్రజల ఆశీర్వాదంతో గెలుపొందిన సందర్భంగా మాటలతో కాకుండా పనులతో గ్రామాన్ని అభివృద్ధి చేసి,ఒక ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడం ద్వారా యువతతో ఏదైనా సాధ్యమవుతుందని ప్రజలకు తెలియజేయాలి అని తెలిపారు. సర్పంచ్ రజిత మాట్లాడుతూ,నా తోటి స్నేహితులు ఇలాగే మద్దతు ఇచ్చి,ఉత్సాహం నింపడం ఎంతో ఆనందంగా ఉంది. వారి సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేసి,ప్రతి పనితో ప్రజలకు యువతతో ఏదైనా సాధ్యమవుతుందని చూపించగలుగుతాము అని చెప్పారు. అదే విధంగా,3వ వార్డు విజేత గోనపల్లి లావణ్య,వెంకటేశం ను కూడా శాలువాతో సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తీగల రమేష్,ఎండి రహీం,జక్కుల స్వామి,బడుగు రాజు,వొల్లాల శ్రీకాంత్,రాగుల రాము తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య సమరయోధుడు ఉదమ్ సింగ్ జయంతి వేడుకలు

**మందమర్రి, డిసెంబర్ 26 (మన వార్త ప్రతినిధి):**స్వాతంత్ర్య సమరయోధుడు ఉదమ్ సింగ్ జయంతిని శుక్రవారం మాజీ ఆర్మీ జవాన్ రాజేష్ పీవ్ హాల్, రాణి పీవ్ హాల్, దంపతులు ఘనంగా



నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సింగరేణి పాఠశాల ప్రధానోపాధ్యాయులు జే పురుషోత్తం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,నిఉదమ్ సింగ్ జననం (షేర్ సింగ్) డిసెంబర్ 26, 1899 పంజాబ్ లోని సునమ్ గ్రామంలో షేర్ సింగ్ గా జన్మించారని తెలిపారు. ఒక భారతీయ విప్లవకారుడు జలియన్ వాలాబాగ్ మారణ హోమానికి ప్రతీకారంగా లండన్ లో మైఖేల్ ఓ డైయర్ ను హత్య చేసి అమరుడైన యోధుడు అని, బాల్యంలో తల్లిదండ్రులను కోల్పోయి అమృత సర్ లోని అనాథాశ్రమంలో పెరిగిన సింగ్. 1919 నాటిఆ ఊచ కోతకు సాక్షిగా నిలిచి 21 సంవత్సరాల తర్వాత ప్రతి కారం తీర్చుకున్నారని అన్నారు. ఆయనను షహిద్– ఇ– ఆజం గొప్ప అమరుడని పిలుస్తారని, గదర్ పార్టీ విదేశాల్లోని భారతీయులను ఏకం చేసి వలస పాలలను కూల్చి వేయడానికి గదర్ పార్టీలో చేరారని, జైల్లో ఉన్నప్పుడు ఆయన తన పేరును రామ్ మహమ్మద్ సింగ్ ఆజాద్ గా మార్చుకున్నారని తెలిపారు. 1940 మార్చి13న, జలియన్ వాలాబాగ్ మారణ హోమానికి కారణమైన మైఖేల్ ఓ డైయర్ ను లండన కాక్టన్ హాల్ లో కాల్చి చంపారు. ఈ హత్యకు గాను ఆయనకు ఉరిశిక్ష విధించబడిందని, జూలై 31, 1940 న లండన్ లో ఉరి తీయబడ్డారని అన్నారు. ఉదమ్ సింగ్ ధైర్యం, దేశభక్తి ప్రతీకగా నిలిచారని, స్వాతంత్ర్య సమరయోధుల జీవిత చరిత్రను ముందు తరాలకు పరిచయం చేసి వాళ్ల త్యాగాల్ని యువత తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. మరుగున పడిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను మాజీ ఆర్మీ జవాన్ రాజేష్ పిల్ హల్ ద్వారా మహనీయుల జయంతి, వర్ధంతి లు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఆయన త్యాగాన్ని గౌరవిస్తూ ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఆయన పేరు మీద ఉదమ్ సింగ్ నగర్ జిల్లాను ఏర్పాటు చేయడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి పాఠశాల ఉపాధ్యాయులు ఎం జీవన్, ఏ తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా అయుత చండీయాగం...



**మెదక్,26 డిసెంబర్(మనవార్త)**మెదక్ శృంగేరి జగద్గురువులు శ్రీ శ్రీ శ్రీ భారతీ తీర్థ మహా స్వామి మరియు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీ మహాస్వామి లు లోక కళ్యాణార్థమై సహస్రా అవధాని బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణి శర్మ ప్రత్యక్ష ప్రవచనాలతో మెదక్ జిల్లాలోని తూప్రాన్ మండలం శ్రీలలితా పరమేశ్వరి దేవాలయంలో దేవి ఉపాసకులు సోమయాజుల రవీంద్ర శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన అయుత చండీయాగంలో భక్తులు అధిక సంఖ్యలో ఇందులో ని పాల్గొని లలితా అమ్మవారిని, చండీమాతను దర్శించుకుని అమ్మవారి ఆశీర్వాదంతో పాటు యాగనిర్వాకులు దేవి ఉపాసకులు సహస్ర చండి యాగ దీక్షాపరులు, సహస్ర యాగ భూషణ, సహస్ర యజ్ఞ స్వరాట్, సహస్ర యాగ శిరోమణి,





స్వర్ణ కంకణ, గండపెండేర సత్కార గ్రహిత సోమయాజుల రవీంద్ర శర్మ అలాగే వారి తనయుడు ప్రముఖ యువ సిద్ధాంతి సాయిరామ్ శర్మ ఆధ్వర్యంలో 5 రోజులు ఈ యజ్ఞం జరిగింది. ఈ కార్యక్రమం లో వేదపండితులు, సిద్ధాంతులు ఆకెళ్ళ జయకృష్ణ సిద్ధాంతి, కాసుల రాధాకృష్ణ శర్మ నిర్వహణలో జరిగినది. ఇందులో మన వార్త ప్రతినిధి, ప్రముఖ పురోహితులు ఏ. వరప్రసాద్ శర్మ జమ్మికుంట ఇట్టి కార్యక్రమంలో పాల్గొనడం పూర్వ జన్మ సుకృతంగ భావిస్తున్నాము అని హర్షం వ్యక్తం చేసారు. అదేవిదంగా శుక్రవారం రోజు బ్రహ్మాండంగా మహా పూర్ణాహుతి విజయవంతముగా ముగిసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు, ప్రముఖులు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

–మాజీ ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్ రావు విడుదలనిసిట్ దర్యాప్తు కొత్త మలుపు...

హైదరాబాద్, డిసెంబర్ 26: తెలంగాణ రాజకీయాలను కుదిపేసిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడిగా



ఉన్న స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో మాజీ చీఫ్ టి. ప్రభాకర్ రావును ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఇవాళ విడుదల చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రెండు వారాల పాటు కస్టడీలో విచారించిన అనంతరం గడువు ముగియడంతో, జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ నుంచి ఆయనను విడిచిపెట్టారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో ఈ నెల 12న సిట్ ఎదుట లొంగిపోయిన ప్రభాకర్ రావును అధికారులు తమ కస్టడీలోకి తీసుకున్నారు. విచారణకు ఆయన పూర్తి స్థాయిలో సహకరించడం లేదన్న కారణంతో కస్టడీని పొడిగించినట్లు సమాచారం. పదవీ విరమణ అనంతరం కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం ఆయనను ఎస్ఐబీ చీఫ్‌గా ఎందుకు కొనసాగించిందనే అంశంపై సిట్ ప్రధానంగా ప్రశ్నించినట్లు తెలుస్తోంది. దీని వెనుక రాజకీయ దురుద్దేశాలు ఉన్నాయా? అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది.నిమాజీ మంత్రి హరీశ్ రావుతో తరచూ భేటీలు ఎందుకు జరిగాయన్న ప్రశ్నకు, మావోయిస్టుల ముప్పు గురించి వివరించేందుకేనని ప్రభాకర్ రావు సమాధానం ఇచ్చినట్లు సమాచారం. ఈ కేసులో భాగంగా మాజీ డీఎస్పీ లిప్రణీత్ రావులితో కలిసి ప్రభాకర్ రావును సిట్ విచారించింది. అలాగే మాజీ డీజీపీ మహేందర్ రెడ్డి, మాజీ సీఎస్ సోమేశ్ కుమార్ వంటి ఉన్నతాధికారుల వాంగ్మూలాలను కూడా నమోదు చేసింది. ప్రభాకర్ రావు కస్టడీ విచారణకు సంబంధించిన సమగ్ర నివేదికను జనవరి 16న సుప్రీంకోర్టుకు సమర్పించేందుకు సిట్ సిద్ధమవుతోంది. మరోవైపు ఈ కేసులో తదుపరి చర్యలపై ఇంటెలిజెన్స్ చీఫ్ విజయ్ కుమార్, హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ సమావేశమై చర్చించారు. ఈ కేసులో భాగంగా మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావులను కూడా విచారణకు పిలిచే అవకాశముందన్న ఊహాగానాలు కొనసాగుతున్న నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాజకీయ ప్రత్యర్థులు, వ్యాపారులు, జర్నలిస్టుల ఫోన్లను ప్రభాకర్ రావు నేతృత్వంలోని బృందం అక్రమంగా ట్యాపింగ్ చేసిందన్న ఆరోపణలు తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతున్నాయి.

## సర్పంచుల ఫోరం మండల అధ్యక్షునిగా ఎన్నారై చంద్రశేఖర్...



**చిన్న శంకరంపేట డిసెంబర్ 26 ( మన వార్త ప్రతినిధి)** ఇటీవల నూతనంగా ఎన్నికైన సర్పంచులు మండల సర్పంచ్ల ఫోరం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షునిగా చిన్న శంకరంపేట సర్పంచ్ ఎన్నారై చంద్రశేఖర్ ను ఎన్నుకోగా ప్రధాన కార్యదర్శిగా సూరారం సర్పంచ్ చిలుక నాగరాజు, కార్యదర్శిగా మదూరు గ్రామ సర్పంచ్ గుడికాడ దివ్యభారతి, ఉపాధ్యక్షులుగా గజగట్లపల్లి గ్రామ సర్పంచ్ బండారు నాగభూషణం, కోశాధికారిగా గవలపల్లి తండా గ్రామ సర్పంచ్ బానోత్ అనసూయ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు ఎన్నారై కంజర్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ సర్పంచ్లకు ఏ సమస్య వచ్చిన ముందుండి పోరాడుతానని 24 గంటలు అందుబాటులో ఉంటూ సర్పంచ్ల సమస్యల పరిష్కారానికి వచేస్తూ గ్రామ అభివృద్ధి కోసం కూడా కృషి చేయాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

## వేములవాడ భీమేశ్వరాలయంలో భక్తుల జాతర శుక్రవారం సాయంత్రం వరకు 64 వేల మందికి పైగా దర్శనం




**వేములవాడ డిసెంబర్ 26 (మన వార్త** )వేములవాడ రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం వేములవాడ భక్తజన సంద్రమైంది. శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయానికి శుక్రవారం భక్తులు భారీగా తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచే భక్తుల రద్దీ మొదలవ్వగా, సాయంత్రం వరకు ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. ౹శుక్రవారం సాయంత్రం 5:30 గంటల సమయానికి మొత్తం 64,989 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ ఈవో ఎల్. రమాదేవి ఒక ప్రకటనలో వెల్లడించారు. భక్తులు క్యూలైన్లలో వేచి ఉండి అత్యంత భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు.నిస్వామివారికి అత్యంత ప్రీతిపాత్రమైన కోడె మొక్కులను భక్తులు పెద్ద సంఖ్యలో చెల్లించారు. మొత్తం 5,282 కోడె మొక్కులు నమోదవ్వగా, శీఘ్ర దర్శనం ద్వారా 4,045 మంది, అతి శీఘ్ర దర్శనం ద్వారా 1,244 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.నిభక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మంచినీరు, క్యూలైన్ల నిర్వహణ వంటి అన్ని ఏర్పాట్లను ఆలయ అధికారులు పకడ్బందీగా చేపట్టినట్లు ఈవో పేర్కొన్నారు.

## ఏపీలో పాఠశాలలకు సంక్రాంతి సెలవులు ఖరారు




**అమరావతి,** ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలలకు సంక్రాంతి సెలవులు ఖరారయ్యాయి. జనవరి 10వ తేదీ నుంచి 18వ తేదీ వరకు పండుగ సెలవులు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ అధికారికంగా ప్రకటించింది. మొత్తం తొమ్మిది రోజుల పాటు విద్యార్థులకు సెలవులు ఉంటాయని స్పష్టం చేసింది. సెలవుల అనంతరం జనవరి 19వ తేదీ (సోమవారం) నుంచి పాఠశాలలు తిరిగి ప్రారంభమవుతాయని విద్యాశాఖ వెల్లడించింది. ఈ సెలవుల కారణంగా పరీక్షలు లేదా అకడమిక్ క్యాలెండర్‌లో ఎలాంటి మార్పులు ఉండబోవని అధికారులు స్పష్టం చేశారు. సంక్రాంతి పండుగను కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా జరుపుకోవాలని విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ సెలవులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పాఠశాలలు తిరిగి ప్రారంభమైన వెంటనే పాఠ్య కార్యక్రమాలు యథావిధిగా కొనసాగుతాయని తెలిపారు.

# జిల్లాల పునర్వ్యవస్థీకరణపై అభ్యంతరాలు




**అమరావతి,** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జిల్లాల పునర్వ్యవస్థీకరణ అంశం మరోసారి చర్చనీయాంశంగా మారింది. మదనపల్లె, మార్కాపురం, పోలవరం అనే కొత్త జిల్లాల ఏర్పాటుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక గెజిట్ విడుదల చేయగా, దీనిపై ప్రజల నుంచి విస్తృత అభ్యంతరాలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటివరకు ఐదు వందలకు పైగా అభ్యంతరాలు అందినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి.నిఈ అభ్యంతరాల్లో ఎక్కువ భాగం నెల్లూరు జిల్లా నుంచి వచ్చినవే కావడం గమనార్హం. నెల్లూరు జిల్లాకు చెందిన కలువాయి, సైదాపురం, రాపూరు మండలాలను తిరుపతి జిల్లాలో విలీనం చేయడాన్ని ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. చారిత్రక, పరిపాలనా, భౌగోళిక కారణాలతో ఈ మండలాలు నెల్లూరు జిల్లాలోనే కొనసాగాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.నిమండలాల విలీనానికి వ్యతిరేకంగా వివిధ ప్రాంతాల్లో నిరసనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తమైంది. ప్రజాభిప్రాయం, స్థానిక సమస్యలు, పరిపాలనా సౌలభ్యం వంటి అంశాలపై సమగ్ర నివేదికలు సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించింది. అందిన అభ్యంతరాలను సవివరంగా పరిశీలించిన అనంతరమే తుది నిర్ణయం తీసుకుంటామని ప్రభుత్వం స్పష్టం చేసింది.నిప్రస్తుత పరిస్థితుల్లో కలువాయి, సైదాపురం, రాపూరు మండలాలను నెల్లూరు జిల్లాలోనే కొనసాగించే ప్రతిపాదన కూడా పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. డిసెంబర్ ఇరవై ఎనిమిదిన జరగనున్న సమీక్ష అనంతరం జిల్లాల పునర్వ్యవస్థీకరణపై తుది నిర్ణయం వెలువడే అవకాశముందని అధికారులు తెలిపారు. ప్రజల అభిప్రాయాలను గౌరవిస్తూ నిర్ణయం తీసుకుంటామని ప్రభుత్వం హామీ ఇచ్చింది.

## గ్రేటర్ విజయవాడ ప్రతిపాదనకు సీఎం సానుకూల స్పందన




**విజయవాడ,** గ్రేటర్ విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు ప్రతిపాదనకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. నగర పరిధిని విస్తరించి, పాలనను మరింత సమర్థవంతంగా నిర్వహించాలనే లక్ష్యంతో తీసుకొచ్చిన ఈ ప్రతిపాదనపై ప్రభుత్వం సీరియస్‌గా పరిశీలన చేపట్టినట్టు అధికార వర్గాలు వెల్లడించాయి.నిప్రతిపాదిత గ్రేటర్ విజయవాడలో నగరానికి ఆనుకుని ఉన్న మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలను విలీనం చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. దీని ద్వారా మౌలిక వసతుల అభివృద్ధి, రవాణా, తాగునీరు, పారిశుధ్యం, పట్టణ ప్రణాళిక వంటి అంశాల్లో సమగ్ర దృష్టితో నిర్ణయాలు తీసుకునే వీలుంటుందని అధికారులు భావిస్తున్నారు.నిఈ ప్రతిపాదన అమలులోకి వస్తే జనాభా పరంగా విజయవాడ రాష్ట్రంలోనే అతిపెద్ద నగరంగా అవతరించే అవకాశం ఉందని అంచనాలు చెబుతున్నాయి. ప్రస్తుతానికి అతిపెద్ద నగరంగా ఉన్న విశాఖపట్నాన్ని విజయవాడ దాటే పరిస్థితి ఏర్పడుతుందని పట్టణాభివృద్ధి నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇది రాష్ట్ర పరిపాలనా, ఆర్థిక ప్రాధాన్యాన్ని విజయవాడ వైపు మరింత కేంద్రీకరించే అవకాశముంది.నిగ్రేటర్ విజయవాడ ఏర్పాటుపై త్వరలో విస్తృత చర్చలు, అధికారిక ప్రక్రియలు ప్రారంభమయ్యే అవకాశముందని సమాచారం. ప్రజల అభిప్రాయాలు, పరిపాలనా అవసరాలను పరిగణలోకి తీసుకొని తుది నిర్ణయం తీసుకుంటామని ప్రభుత్వం స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఈ ప్రతిపాదన విజయవాడ భవిష్యత్ రూపురేఖలను పూర్తిగా మార్చే కీలక మలుపుగా మారుతుందని రాజకీయ, పరిపాలనా వర్గాల్లో చర్చ సాగుతోంది.

# వెండి ధరకు రికార్డు దూకుడు..




బంగారం, వెండి ధరలు రాకెట్ వేగంతో దూసుకెళ్తున్నాయి. ముఖ్యంగా వెండి ధరలు చరిత్రలోనే మరో గరిష్ఠ స్థాయిని నమోదు చేశాయి. శుక్రవారం వెండి ధరలు దాదాపు 5 శాతం పెరిగి అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్‌కు 75 డాలర్ల స్థాయిని దాటాయి. దీని ప్రభావంతో దేశీయ మార్కెట్లోనూ ధరలు ఒక్కసారిగా ఎగబాకాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్లో ఈరోజు ఉదయం కిలో వెండి ధర ఏకంగా రూ. 2,37,000కు చేరింది. ఈ నెల 18 నుంచి ఇప్పటి వరకు వెండి ధర దాదాపు 14 శాతం పెరగడం గమనార్హం.నిఈ ఏడాది మొత్తంగా చూస్తే వెండి ధర రూ. 1,37,300 పెరిగి ఏకంగా 153 శాతం వృద్ధిని నమోదు చేసింది. గత ఏడాది డిసెంబర్ 31న కిలో వెండి ధర రూ. 89,700గా ఉండగా, ప్రస్తుతం అది రూ. 2 లక్షల మార్కును దాటింది. అటు బంగారం ధరలు కూడా ఇదే బాటలో కదులుతున్నాయి. ఈరోజు ఉదయం 24 క్యారెట్ల స్వచ్ఛమైన 10 గ్రాముల బంగారం ధర రూ. 1.40 లక్షలుగా ఉండగా, 22 క్యారెట్ల బంగారం ధర రూ. 1,28,350గా నమోదైంది.నిడాలర్ బలహీనత, అమెరికా కేంద్ర బ్యాంకు వడ్డీ రేట్లపై అనిశ్చితి, ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితులు వంటి కారణాలతో మదుపరులు సురక్షిత పెట్టుబడుల వైపు మొగ్గు చూపుతున్నారని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో బంగారం, వెండి వంటి విలువైన లోహాలపై డిమాండ్ పెరగడంతో ధరలు మరింత ఎగసే అవకాశాలు ఉన్నాయని విశ్లేషిస్తున్నారు.

# రైల్వే ప్రయాణీకులకు షాక్..




దేశవ్యాప్తంగా రైల్వే ప్రయాణీకులకు అదనపు భారం పడనుంది. నేటి నుంచి సవరించిన రైలు ఛార్జీలు అమల్లోకి వచ్చాయి. ఈ ఛార్జీల పెంపుతో 2026 మార్చి 31 నాటికి సుమారు రూ. 600 కోట్లు అదనపు ఆదాయం సమకూర్చుకోవాలనే లక్ష్యంతో రైల్వే శాఖ ముందుకు సాగుతోంది. దీంతో సామాన్య, మధ్యతరగతి ప్రయాణికులు పెరిగిన టికెట్ ధరలకు సిద్ధం కావాల్సి వస్తోంది.నిజనరల్ టికెట్ల విషయంలో 215 కిలోమీటర్లకు మించి ప్రయాణించే వారికి కిలోమీటరుకు 1 పైసా అదనపు ఛార్జీ విధిస్తున్నారు. 216 నుంచి 750 కిలోమీటర్ల మధ్య దూరానికి రూ. 5 పెంపు, 751 నుంచి 1250 కిలోమీటర్లకు రూ. 10, 1251 నుంచి 1750 కిలోమీటర్లకు రూ. 15, 1751 నుంచి 2250 కిలోమీటర్ల మధ్య దూరానికి రూ. 20 అదనంగా వసూలు చేయనున్నారు. అయితే 215 కిలోమీటర్లలోపు ప్రయాణాలకు ఎలాంటి పెంపు ఉండదని రైల్వే అధికారులు తెలిపారు.నిమెయిల్, ఎక్స్‌ప్రెస్ రైళ్లలో నాన్-ఏసీ, ఏసీ తరగతులకు కిలోమీటరుకు 2 పైసల చొప్పున ఛార్జీలు పెరుగుతాయి. దీని ప్రకారం 500 కిలోమీటర్ల నాన్-ఏసీ ప్రయాణానికి అదనంగా రూ. 10 ఖర్చవుతుంది. అయితే పేద, మధ్యతరగతి ప్రయాణికులకు ఊరటగా సీజనల్ సబర్బన్, నెలవారీ పాస్ టికెట్లపై ఈ ఛార్జీల పెంపు వర్తించదని రైల్వే శాఖ స్పష్టం చేసింది.నిగత పదేళ్లలో రైల్వే నెట్‌వర్క్ విస్తరణ, మారుమూల ప్రాంతాలకు సేవలు పెరగడం, మౌలిక వసతుల అభివృద్ధి కోసం ఈ ఛార్జీల సవరణ అవసరమైందని అధికారులు చెబుతున్నారు. ఈ ఏడాది రైలు ఛార్జీలు పెరగడం ఇది రెండోసారి కాగా, జూలైలో ఇప్పటికే ఒకసారి పెంపు అమలైంది.నిసవరించిన ధరలు తేజస్ రాజధాని, రాజధాని, శతాబ్ది, దురంతో, వందే భారత్, హమ్‌సఫర్, అమృత్ భారత్, తేజస్, మహామాన, గతిమాన్, అంత్యోదయ, గరీబ్ రథ్, జన శతాబ్ది, యువ ఎక్స్‌ప్రెస్, నమో భారత్ ర్యాపిడ్ రైల్ వంటి ప్రధాన రైళ్లకు వర్తిస్తాయని రైల్వే శాఖ తెలిపింది. డిసెంబర్ 26న లేదా ఆ తర్వాత బుక్ చేసిన టికెట్లకే ఈ కొత్త ఛార్జీలు వర్తిస్తాయని, ఇప్పటికే బుక్ చేసిన టికెట్లపై ఎలాంటి అదనపు భారముండదని అధికారులు స్పష్టం చేశారు.

# సిబిల్ స్కోర్ తక్కువా..?



అత్యవసర అవసరాల కోసం బ్యాంకుల వద్ద రుణాలకు దరఖాస్తు చేసుకునే సమయంలో చాలామందికి ఎదురయ్యే ప్రధాన అడ్డంకి సిబిల్ స్కోర్. సిబిల్ స్కోర్ తక్కువగా ఉంటే ఏ బ్యాంక్ అయినా లోన్ ఇవ్వడానికి వెనుకాడుతుంది. దీంతో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నవారు మరింత ఒత్తిడికి లోనవుతుంటారు. అయితే సరైన అలవాట్లు పాటిస్తే సిబిల్ స్కోర్‌ను క్రమంగా మెరుగుపర్చుకోవచ్చని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు.నిసిబిల్ స్కోర్ అనేది 300 నుంచి 900 మధ్య లెక్కించబడుతుంది. 800కి పైగా ఉన్న స్కోర్‌ను అద్భుతమైన స్థాయిగా పరిగణిస్తారు. 700 నుంచి 800 మధ్య ఉంటే సరైన స్థాయి అని చెబుతారు. 700 కంటే తక్కువ ఉంటే లోన్లు, క్రెడిట్ కార్డులు పొందడం కష్టమవుతుంది. ప్రస్తుతం దేశంలో కేవలం 10 నుంచి 20 శాతం మందికే 800కి పైగా సిబిల్ స్కోర్ ఉందని అంచనా. ఆర్థిక వ్యవహారాలపై అవగాహన ఉన్నవారు, చెల్లింపుల్లో క్రమశిక్షణ పాటించే వారికే సాధారణంగా ఈ స్థాయి స్కోర్ ఉంటుంది.నిసిబిల్ స్కోర్ పెరగాలంటే ముందుగా లోన్ల ఈఎంఐలు, క్రెడిట్ కార్డు బిల్లులను గడువు తేదీ లోపే చెల్లించాలి. ఒక్కరోజు ఆలస్యం అయినా అది స్కోర్‌పై ప్రతికూల ప్రభావం చూపుతుంది. అలాగే క్రెడిట్ కార్డు వినియోగం కూడా పరిమితిలోనే ఉండాలి. మీ కార్డు లిమిట్ రూ. 1 లక్ష ఉంటే అందులో రూ. 30,000 కంటే ఎక్కువ వాడకుండా ఉండటం మంచిది. దీనిని క్రెడిట్ యూటిలైజేషన్ రేషియో అంటారు. ఇది 30 శాతం లోపే ఉంటే స్కోర్ మెరుగుపడుతుంది.నిఇక లోన్ల విషయంలో సమతుల్యత చాలా ముఖ్యం. పర్సనల్ లోన్, స్టూడెంట్ లోన్, క్రెడిట్ కార్డులు భద్రత లేని రుణాలుగా పరిగణిస్తారు. హోమ్ లోన్, వాహన రుణం, గోల్డ్ లోన్ లాంటి వాటిని భద్రతతో కూడిన రుణాలుగా గుర్తిస్తారు. ఈ రెండు రకాల రుణాలు కలిపి ఉండటం సిబిల్ స్కోర్‌కు మంచిదిగా భావిస్తారు. ఒకే రకమైన లోన్లపై మాత్రమే ఆధారపడటం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు.నిఅత్యంత ముఖ్యంగా గుర్తుంచుకోవాల్సిన విషయం ఏమిటంటే.. రుణాలు చెల్లించలేక సెటిల్‌మెంట్ చేసుకుంటే సిబిల్ స్కోర్ భారీగా పడిపోతుంది. అది చాలా సంవత్సరాల వరకు ప్రభావం చూపుతుంది. అలాగే తరచూ లోన్లు, క్రెడిట్ కార్డుల కోసం అప్లై చేయడం కూడా స్కోర్‌ను తగ్గిస్తుంది. ప్రతి అప్లికేషన్ ఒక హార్డ్ ఎంక్వైరీగా నమోదు అవుతుంది. ఇవన్నీ నియంత్రణలో ఉంచితే కొద్ది నెలల్లోనే సిబిల్ స్కోర్ క్రమంగా పెరుగుతుంది.నిమొత్తానికి సరైన ఆర్థిక క్రమశిక్షణ, సమయపాలన అలవాటు చేసుకుంటే సిబిల్ స్కోర్‌ను 800కి పైగా తీసుకెళ్లడం అసాధ్యం కాదు. అప్పుడు లోన్లు, క్రెడిట్ కార్డులు సులభంగా లభించడమే కాకుండా తక్కువ వడ్డీకే రుణాలు పొందే అవకాశమూ లభిస్తుంది.

# చిల్లర కష్టాలకు చెక్ పెట్టేలా రిజర్వ్ బ్యాంక్ మాస్టర్ ప్లాన్








రోజువారీ జీవితంలో చిన్న చిన్న లావాదేవీలకు పది రూపాయల విలువ ఎంతో కీలకం. పాల ప్యాకెట్ నుంచి కూరగాయల కొనుగోలు వరకు ఈ నోటు లేకపోతే సామాన్యులు ఎదుర్కొనే ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. గతంలో పది రూపాయల నాణేలు చెల్లవు అన్న అపోహలు వ్యాపించడంతో వ్యాపారులు వాటిని తీసుకోవడానికి వెనకడుగు వేశారు. దీంతో చిల్లర కొరత సమస్య తీవ్రమైంది. ఈ పరిస్థితికి శాశ్వత పరిష్కారం చూపే దిశగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక వ్యూహాలను అమలు చేస్తోంది.నిపది రూపాయల నాణేలన్నీ చట్టబద్ధంగానే చెల్లుబాటులో ఉన్నాయని రిజర్వ్ బ్యాంక్ ఇప్పటికే పలుమార్లు స్పష్టం చేసింది. వాటిని స్వీకరించని వారు ఉంటే బ్యాంకులు లేదా సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయవచ్చని తెలిపింది. నోట్లతో పోలిస్తే నాణేలు ఎక్కువ కాలం నిలుస్తాయని, ఒక పది రూపాయల నోటు ముద్రణకు సుమారు 1 రూపాయి ఖర్చవుతుంటే, అదే విలువైన నాణేకు దాదాపు 5.54 రూపాయలు ఖర్చవుతుందని బ్యాంక్ వర్గాలు చెబుతున్నాయి. అయినప్పటికీ నాణేలు దశాబ్దాలపాటు ఉపయోగపడటంతో దీర్ఘకాలంలో అవే ప్రయోజనకరమని ఆర్‌బీఐ అభిప్రాయపడుతోంది.నిఇటీవలి కాలంలో పది రూపాయల స్టాంప్ పేపర్లు అందుబాటులో లేకపోవడం వల్ల ప్రజలు 50 లేదా 100 రూపాయల స్టాంప్ పేపర్లు కొనాల్సి వస్తోంది. దీనికి పరిష్కారంగా రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ఫ్రాంకింగ్ యంత్రాలను విస్తృతంగా ప్రోత్సహిస్తున్నారు. అవసరమైన విలువను అక్కడికక్కడే కాగితంపై ముద్రించి ఇవ్వడం ద్వారా స్టాంప్ పేపర్ల కొరతను తగ్గిస్తున్నారు.నిభవిష్యత్తులో చిల్లర సమస్య పూర్తిగా తొలగించేందుకు రిజర్వ్ బ్యాంక్ రెండు కీలక మార్గాలపై దృష్టి పెట్టింది. ఒకటి డిజిటల్ రూపాయి ద్వారా ఆఫ్‌లైన్‌లో కూడా చిన్న మొత్తాల లావాదేవీలు చేయగల సౌకర్యాన్ని విస్తరించడం. రెండోది గ్రామీణ ప్రాంతాల్లో నాణేల పంపిణీ కోసం ప్రత్యేక మేళాలు నిర్వహించడం, స్వయంచాలక నగదు యంత్రాల్లో చిన్న నోట్ల లభ్యతను పెంచడం. ఈ చర్యలతో పది రూపాయల నోటు, నాణేల చుట్టూ ఉన్న అయోమయానికి తెరపడడంతో పాటు, సామాన్యుల రోజువారీ లావాదేవీలు మరింత సులభంగా మారనున్నాయని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు.

## జిడ్డు ముక్కుతో బాధపడుతున్నారా?



జిడ్డు ముక్కు చాలా మందిని వేధిస్తుంటుంది. ఇక మహిళలకు అయితే మరింత ఎక్కువ ఉంటుంది. వాతావరణంతో సంబంధం లేకుండానే కొందరికి ముక్కు జిడ్డుగా అవుతుంది.ముఖం బాగుండి ముక్కు జిడ్డుగా ఉంటే బాగుండదు కదా.మరి దీని కోసం క్రీములు వాడుతున్నారా?నివీటివల్ల కొన్ని సైడ్ ఎఫెక్ట్స్ ఉండే అవకాశాలు లేకపోలేదు. అందుకే కొన్ని సూపర్ టిప్స్ పాటించండి. ముక్కుపై జిడ్డు సమస్యకు చెక్ పెట్టడానికి సరైన ఫేస్‌వాష్ ను ఎంపిక చేసుకోవాలి. ముక్కు మీద నూనె ఉంటే ఇది తీసేస్తుంది. మరీ ముఖ్యంగా యాండీ ఆక్సిడెంట్స్ ఉండే గ్రీన్ టీ ఫేస్ వాష్ ను ఉపయోగించడం వల్ల ఫలితం ఉంటుంది. జిడ్డు ముక్కుతో ఇబ్బందిపడేవారు మాయిశ్చరైజర్‌ను వాడటం మంచిది. జిడ్డు ముక్కుతో ఇబ్బంది పడే వారు జెల్ బేస్డ్ మాయిశ్చరైజర్‌ను ఉపయోగించాలి అంటున్నారు నిపుణులు. ఎండ కారణంగా కూడా ముక్కు జిడ్డుగా మారే సమస్య వస్తుందట. మీకు కూడా ఈ సమస్య ఉంటే సన్‌స్క్రీన్‌ను వాడటం మంచిది. మ్యాట్‌ఫైయింగ్ సన్‌స్క్రీన్‌ను రాసుకుంటే మరింత మంచిది. డీహైడ్రేషన్ కారణంగా కూడా ముక్కు జిడ్డుగా మారుతుంది. కాబట్టి ప్రతీరోజూ కచ్చితంగా తగినంత నీరు తాగాలి.. వర్షంకాలం, చలికాలం అనే సంబంధం లేకుండా నీరు తీసుకోవడం మంచిది. పదేపదే ముఖాన్ని కడుక్కుంటే కూడా ఈ సమస్య వస్తుందట. తరచుగా ముఖం కడిగితే స్కిన్‌డ్రై సమస్య వస్తుంది. ఆల్కహాల్, కెఫిన్ ఎక్కువగా తీసుకోవడం వల్ల ఈ సమస్య వస్తుంది అంటున్నారు నిపుణులు. అయితే సేబాషియస్ గ్రంథులు ఎక్కువగా నూనెను ఉత్పత్తి చేస్తాయట. ముక్కుపై తేనెను రాసి 10 నుంచి 15 నిమిషాల పాటు మసాజ్ చేసుకోవాలి. తేనెలోని యాంటీ సెప్టిక్, యాంటీ బాక్టీరియల్ గుణాలు ఈ సమస్యకు చెక్ పట్టడంలో చాలా ఉత్తమంగా పని చేస్తాయి. యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉండే గంధం కూడా జిడ్డు ముక్కుకు చెక్ పెడుతుంది. ఇందుకోసం కొంత గంధాన్ని తీసుకొని అందులో పాలు లేదా నీళ్లు కలిపి ముక్కుకు అప్లై చేసుకుంటే సరిపోతుంది. ఆ తర్వాత ముఖాన్ని చల్లటి నీటితో శుభ్రంగా చేసుకోవాలి.

## మీరు డయాబెటిక్ పేషెంట్ అయితే..



పొట్లకాయ మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని భావించే కూరగాయ. డయాబెటిస్‌తో సహా అనేక వ్యాధులలో దీనిని తినడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. పొట్లకాయ తినడం వల్ల జీర్ణక్రియ, కళ్ళకు సంబంధించిన సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. అంతే కాదు రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. పొట్లకాయ రసం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది, కానీ దానిని ఎక్కువగా తాగడం ఆరోగ్యానికి హానికరం. ఆరోగ్యం ప్రకారం, చాలా మంది చేదును తినమని సలహా ఇస్తారు. దీంట్లో అనేక పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి ఆరోగ్య కోణం నుండి కూడా ప్రయోజనకరమైనవి. రక్తంలో చక్కెర స్థాయిని కూడా తగ్గిస్తుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులకు పొట్లకాయ తినడం మేలు చేస్తుందని అనేక పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. ఒక వ్యక్తికి డయాబెటిస్ స్థాయి తక్కువగా ఉంటే, అతను చేదు రసాన్ని తాగకూడదు. ఎందుకంటే మధుమేహం స్థాయి తగ్గుతుంది అంటే హైపోగ్లైసీమియా పరిస్థితి సరైనది కాదు. పొట్లకాయ శరీరంలో రక్తంలో చక్కెర స్థాయిని తగ్గిస్తుంది. ఎందుకంటే పొట్లకాయలో శరీరంలో ఇన్సులిన్ స్థాయిని తగ్గించే గుణాలు ఉన్నాయి.

## బ్లూ టీ ఆరోగ్య ప్రయోజనాలు



మనలో చాలా మంది మన రోజును టీతో ప్రారంభిస్తారు. కానీ మన ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకుంటూ మనలో చాలా మంది ఉదయాన్నే బ్లాక్ టీ, గ్రీన్ టీ లేదా లెమన్ టీ వంటి కెఫీన్ లేని హెర్బల్ టీని తాగడానికి ఇష్టపడతారు. కానీ బ్లూ టీ కూడా అటువంటి హెర్బల్ టీ అని మీకు తెలుసా..? మీరు మీ ఉదయాన్నే ఇతర టీల స్థానంలో ఈ బ్లూ టీని తాగవచ్చు. బ్లూ టీని క్లిటోరియా టెర్నేటియా అని కూడా అంటారు. ఇది ఆగ్నేయాసియాలో కనిపించే మొక్క. బ్లూ టీ దాని పువ్వుల నుండి తయారు చేస్తారు. ఖాళీ కడుపుతో దీన్ని తాగడం వల్ల రోజంతా ఎనర్జిటిక్ గా అనుభూతి చెందుతారు. ఇందులో ఎన్నో ఔషధ గుణాలు పుష్కలంగా ఉన్నాయి. ఈ సమయంలో బ్లూ టీ కూడా చాలా ట్రెండ్‌లో ఉంది. బ్లూ పీ టీని ఎలా తయారు చేయాలో తెలుసుకుందాం..? దాని వల్ల కలిగే ప్రయోజనాల గురించి కూడా తెలుసుకుందాం. బ్లూ టీని బటర్‌ఫ్లై పీ టీ అని కూడా పిలుస్తారు. ఇది అనేక ప్రయోజనకరమైన ఆరోగ్య లక్షణాలను కలిగి ఉంది. ఇది అందమైన నీలం పువ్వులతో తయారు చేయబడిరది. యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటుంది. బ్లూ టీ కొన్ని ప్రయోజనాలు ఇక్కడ ఉన్నాయి. ఇది ముఖ్యంగా పీరియడ్స్ సమయంలో నొప్పి నుండి ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది.నిబ్లూ టీలో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు పీరియడ్స్ సమయంలో వాపు, నొప్పిని తగ్గిస్తాయి. ఈ లక్షణాలు వారి పీరియడ్స్ సమయంలో తీవ్రమైన తిమ్మిరిని అనుభవించే మహిళలకు ముఖ్యంగా ప్రయోజనకరంగా ఉంటాయి. బ్లూ టీలో ఫ్లేవనాయిడ్స్ వంటి యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి శరీరంలో ఫ్రీ రాడికల్స్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. ఇది శరీరాన్ని నిర్విషీకరణ చేస్తుంది. మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.ని

## రాత్రి భోజనం తర్వాత నడుస్తున్నారా..?



పరుగు, నడక మన ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తుందో మనందరికీ తెలుసు. చాలా మంది తమను తాము ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉంచుకోవడానికి రన్ చేస్తారు. రాత్రి డిన్నర్ చేసిన తర్వాత కూడా చాలా మంది బయటికి వాకింగ్ కు వెళ్తారు. కానీ రాత్రి భోజనం చేసిన తర్వాత వాకింగ్ చేయడం ఎందుకు ముఖ్యం..? రాత్రి భోజనం తర్వాత వేగంగా లేదా నెమ్మదిగా నడవాలా..? ఎంతసేపు నడక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది? ఇలాంటి ప్రశ్నలను మీరు ఎప్పుడైనా ఆలోచించారా. రాత్రి భోజనం చేసిన తర్వాత ఎలా నడవాలి..? దాని వల్ల ఎలాంటి ప్రయోజనాలు లభిస్తాయో ఇప్పుడు తెలుసుకుందాం. రాత్రి భోజనం ఎంత త్వరగా తీసుకుంటే ఆరోగ్యానికి అంత మేలు. రాత్రి 7 నుండి 8 గంటల మధ్య రాత్రి భోజనం చేస్తే వెంటనే నడకకు వెళ్లకండి. రాత్రి భోజనం చేసిన తర్వాత కనీసం 1 గంట నడవండి. రాత్రిపూట పొరపాటున కూడా వేగంగా నడవకూడదు. రాత్రి భోజనం చేసిన తర్వాత ఎప్పుడూ తీరికగా నడవండి. అరగంట నుండి 1 గంట వరకు సాధారణంగా నడవండి. దీని వల్ల మీకు ఎలాంటి హాని జరగదు. ఆహారం తిన్న తర్వాత అరగంట పాటు నడిస్తే ఆహారం తేలికగా జీర్ణమై జీర్ణశక్తి బలంగా ఉంటుంది. అదే సమయంలో ఆహారం తిన్న వెంటనే నిద్రకు ఉపక్రమిస్తే ఆహారం సరిగా జీర్ణం కాక జీర్ణక్రియకు సంబంధించిన సమస్యలు వస్తాయి. రాత్రి భోజనం తర్వాత నడవడం వల్ల జీవక్రియ మెరుగుపడుతుంది. వేగంగా పెరుగుతుంది. దీనితో పాటు, బరువు నియంత్రణలో ఉంటుంది. మీరు రాత్రి భోజనం చేసిన తర్వాత రోజూ వాకింగ్ చేస్తే అది మీ బలహీనమైన రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. సీజనల్ వ్యాధుల నుండి సురక్షితంగా ఉండగలరు. ఆహారం తిన్న తర్వాత వాకింగ్ చేయడం వల్ల గుండె ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది.

## రాధిక ఏంటి ఇలా మారిపోయింది..



సీనియర్ నటి రాధికా శరత్‌కుమార్ మరోసారి ప్రేక్షకులను ఆశ్చర్యంలో ముంచెత్తేందుకు సిద్ధమయ్యారు. మెగాస్టార్ చిరంజీవి నుంచి టాలీవుడ్ అగ్ర హీరోల వరకు ఎన్నో విజయవంతమైన చిత్రాల్లో నటించి ప్రత్యేకమైన గుర్తింపు సంపాదించిన రాధికా, హీరోయిన్‌గా మాత్రమే కాకుండా క్యారెక్టర్ ఆర్టిస్టుగా కూడా విభిన్న పాత్రలతో అభిమానులను మెప్పించారు. ఇప్పుడు తన కెరీర్‌లోనే పూర్తిగా భిన్నమైన పాత్రతో తమిళ ప్రేక్షకుల ముందుకు రానున్నారు.నిరాధికా ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా తమిళ చిత్రం 'తాయి కిళవి'. శివకుమార్ మురుగేశన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని ప్రముఖ నటుడు శివకార్తికేయన్ నిర్మిస్తున్నారు. అరుళ్ దాస్, బాల శరవణన్, సింగమ్ పులి వంటి నటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. గ్రామీణ నేపథ్యాన్ని ఆధారంగా చేసుకుని రూపొందుతున్న ఈ కథలో రాధికా ఊరిలో రుణాలు ఇచ్చే వృద్ధురాలు 'పసుపు తాయి' పాత్రలో నటిస్తున్నారు.నిఈ పాత్ర కోసం రాధికా పూర్తిగా మారిపోయిన లుక్‌లో కనిపించనున్నారు. ఇప్పటివరకు ఆమెను చూసిన రూపానికి పూర్తిగా భిన్నంగా, మేకప్, గెటప్, మేనరిజమ్స్ అన్నీ కొత్తగా ఉండటంతో ప్రేక్షకులు అస్సలు గుర్తుపట్టలేకపోతున్నారనే స్థాయిలో ఈ పాత్ర రూపుదిద్దుకుంది. ఇప్పటికే విడుదలైన టీజర్ సినిమాపై ఆసక్తిని భారీగా పెంచింది. 'పసుపు తాయి' అప్పులు వసూలు చేయడానికి వస్తుందన్న భయంతో ఊరంతా కలకలం రేగే సన్నివేశాలు ఉత్కంఠను రేపుతున్నాయి. ముఖ్యంగా రాధికా లుక్స్‌తోనే టెన్షన్ క్రియేట్ చేయడం ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా మారింది.ని'తాయి కిళవి' చిత్రం వచ్చే ఏడాది ఫిబ్రవరి 20న థియేటర్లలో విడుదల కానుంది. ఈ సినిమా తెలుగులో రీమేక్ అవుతుందా, లేక డబ్బింగ్ రూపంలో విడుదల చేస్తారా అన్న విషయంపై ఇంకా స్పష్టత రాలేదు. అయితే ఒకప్పటి అభిమాన హీరోయిన్ అయిన రాధికా ఈ డిఫరెంట్ పాత్రతో తెలుగులోనూ ప్రేక్షకులను పలకరిస్తే చూడాలని అభిమానులు సోషల్ మీడియాలో అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి 'పసుపు తాయి'గా రాధికా శరత్‌కుమార్ చేస్తున్న ఈ ప్రయోగం ఆమె కెరీర్‌లో మరో మైలురాయిగా నిలవనుందన్న అంచనాలు బలంగా వినిపిస్తున్నాయి.

## 70 ఏళ్ల వయసులోనూ అదరగొట్టిన స్టెప్పులు..




బాలీవుడ్ స్టార్ రణవీర్ సింగ్ నటించిన తాజా చిత్రం 'ధురంధర్' బాక్సాఫీస్ వద్ద సంచలన విజయంతో దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా 700 కోట్లకు పైగా వసూళ్లు సాధించి ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ఈ చిత్రంలోని 'శరారత్' పాట సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతూ సెలబ్రిటీల నుంచి సామాన్యుల వరకు అందరినీ డ్యాన్స్‌కు ప్రేరేపిస్తోంది.నిఈ పాటకు తాజాగా 70 ఏళ్ల వయసులోనూ అదిరిపోయే స్టెప్పులు వేసిన ఓ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ప్రముఖ నటి రూపాలీ గంగూలీ తల్లి రాజనీ గంగూలీ ఈ పాటకు చేసిన డ్యాన్స్ ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. రూపాలీ గంగూలీ సోదరుడు, ప్రముఖ కొరియోగ్రాఫర్ విజయ్ గంగూలీ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో తల్లి రాజనీ గంగూలీతో కలిసి 'శరారత్' పాటకు డ్యాన్స్ చేసిన వీడియోను షేర్ చేయగా, అది క్షణాల్లోనే వైరల్ అయింది. 70 ఏళ్ల వయసులో కూడా ఆమె చూపించిన ఎనర్జీ, కాన్ఫిడెన్స్ చూసి నెటిజన్లు ఆశ్చర్యపోతున్నారు.నిఈ వీడియోపై స్వయంగా రణవీర్ సింగ్ స్పందించడంతో మరింత హైలైట్ అయ్యింది. వీడియో చూసిన రణవీర్ ఫిదా అయిపోయి "అద్భుతం" అంటూ కామెంట్ చేశాడు. అలాగే ఈ సినిమా దర్శకుడు ఆదిత్య ధర్ కూడా "బెస్ట్.. బెస్ట్.. బెస్ట్" అంటూ ప్రశంసలు కురిపించాడు. వయసుతో సంబంధం లేకుండా ఉత్సాహం ఉంటే ఏదైనా సాధ్యమేనని రాజనీ గంగూలీ మరోసారి నిరూపించారని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. మొత్తానికి 'ధురంధర్' సినిమా పాట ఇప్పుడు బాక్సాఫీస్‌తో పాటు సోషల్ మీడియాలోనూ అదిరిపోయే రికార్డులు సృష్టిస్తూ ట్రెండ్ కొనసాగిస్తోంది.

## ఒకే రోజులో 20 వికెట్లు..



ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ జట్ల మధ్య జరుగుతున్న నాలుగో టెస్టులో తొలి రోజే మెల్‌బోర్న్ పిచ్ మంటపెట్టింది. ఒకే రోజులో ఏకంగా 20 వికెట్లు కూలడంతో మ్యాచ్ మొత్తం బౌలర్ల ఆధిపత్యంగా మారింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 152 పరుగులకే ఆలౌటైంది. ఆ తర్వాత బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్ పరిస్థితి మరింత దయనీయంగా మారి కేవలం 110 పరుగులకే కుప్పకూలింది. ఆట ముగిసే సమయానికి రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆస్ట్రేలియా వికెట్ నష్టపోకుండా 4 పరుగులు చేయడంతో మొత్తం 46 పరుగుల ఆధిక్యంలో నిలిచింది.నిఇప్పటికే తొలి మూడు టెస్టులను గెలుచుకుని సిరీస్‌ను కైవసం చేసుకున్న ఆస్ట్రేలియా, నాలుగో టెస్టులోనూ తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తోంది. అయితే తొలి ఇన్నింగ్స్‌లో ఆసీస్‌ను కట్టడి చేయడంలో ఇంగ్లండ్ బౌలర్ జోష్ టాంగ్ కీలక పాత్ర పోషించాడు. 45 పరుగులు ఇచ్చి 5 వికెట్లు తీసి ఆసీస్ బ్యాటింగ్‌ను చీల్చిచెండాడు. ఆస్ట్రేలియా ఇన్నింగ్స్‌లో ఎవరూ హాఫ్ సెంచరీ చేయలేకపోయారు. మైఖేల్ నీసర్ 35 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. మిగతా బ్యాటర్లు వరుసగా వికెట్లు కోల్పోయారు.నిఅయితే ఆ ఆనందం ఇంగ్లండ్‌కు ఎక్కువ సేపు నిలవలేదు. తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ బ్యాటింగ్ పూర్తిగా కుప్పకూలింది. ఇప్పటికే సిరీస్ కోల్పోయిన ఇంగ్లండ్ జట్టు మెల్‌బోర్న్ పిచ్‌పై నిలబడలేకపోయింది. ఆసీస్ పేస్ బౌలర్ల దాటికి టాప్ ఆర్డర్ నుంచి టెయిల్ వరకు అందరూ చేతులెత్తేశారు. హ్యారీ బ్రూక్ ఒక్కరే కొంత పోరాటం చూపిస్తూ 41 పరుగులు చేశాడు. చివర్లో అట్కిన్సన్ కొద్దిగా మెరుపులు మెరిపించినా జట్టును కాపాడలేకపోయాడు.నిఆస్ట్రేలియా బౌలర్లలో మైఖేల్ నీసర్ 4 వికెట్లు తీసి చెలరేగగా, బోలాండ్ 3 వికెట్లు, మిచెల్ స్టార్క్ 2 వికెట్లు పడగొట్టారు. తొలి రోజు ఆట ముగిసే సరికి ఆసీస్ స్పష్టమైన ఆధిక్యంలో నిలవడంతో ఈ టెస్టులో కూడా గెలుపు దిశగా ముందుకెళ్తోంది. రెండో రోజు పిచ్ ఎలా ప్రవర్తిస్తుందన్నది మ్యాచ్ ఫలితంపై కీలకంగా మారనుంది.

## యశ్ దయాల్‌కు ఎదురుదెబ్బ..



ఐపీఎల్ 2025 సీజన్‌లో ఆర్‌సీబీ విజయాల్లో కీలకంగా నిలిచిన యశ్ దయాల్‌పై నమోదైన పోక్సో కేసు ఇప్పుడు జట్టును క్లిష్ట పరిస్థితిలోకి నెట్టింది. 2026 సీజన్ కోసం రూ. 11 కోట్లకు పైగా ధరతో యశ్‌ను రిటైన్ చేసుకున్న ఆర్‌సీబీ నిర్ణయంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చట్టపరమైన వ్యవహారాలు ముదిరిపోవడంతో యశ్ భవిష్యత్తుపై అనిశ్చితి నెలకొంది.నితాజాగా యశ్ దయాల్ దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్ తిరస్కరణకు గురికావడంతో పరిస్థితి మరింత సంక్లిష్టమైంది. ఈ నేపథ్యంలో యశ్ స్థానంలో అనుభవజ్ఞుడైన భారత సీనియర్ పేసర్ ఉమేశ్ యాదవ్‌ను జట్టులోకి తీసుకునే ఆలోచనలో ఆర్‌సీబీ ఉందన్న చర్చ క్రీడావర్గాల్లో జోరుగా సాగుతోంది. అనుభవం, వేగంతో పాటు ఒత్తిడిలోనూ బౌలింగ్ చేయగల సామర్థ్యం ఉన్న ఉమేశ్ యాదవ్ ఆర్‌సీబీకి భద్రమైన ప్రత్యామ్నాయంగా మారవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు.నిఅయితే ఈ అంశంపై ఇప్పటివరకు ఆర్‌సీబీ యాజమాన్యం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. యశ్ దయాల్ వ్యవహారం తేలే వరకు జట్టు వ్యూహాలపై స్పష్టత రానుందా? లేక త్వరలోనే ఉమేశ్ యాదవ్ విషయంలో నిర్ణయం తీసుకుంటారా? అన్నదానిపై అభిమానుల్లో ఉత్కంఠ కొనసాగుతోంది.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com